# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్థన్ రెడ్డి

తెలుగు దినపత్రిక

తెలంగాణ | బుధవారం, 30 - అక్టోబర్ - 2024 | సంపుటి : 16 | సంచిక : 85 | పేజీలు 08 | వెల : 6/-


# ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్‌రెడ్డి

**రైతాంగం నిరసనతో జంగు సైరన్ మోగింది**

**సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు**

**వనపర్తిలో రైతాంగ ప్రజా నిరసన సదస్సు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రైతులు, కార్మికులు, కర్షకులు, మహిళలు, విద్యార్థులకు చేసిన వాగ్దానాలను ఎగ్గొట్టిన సీఎం రేవంత్‌రెడ్డి.. ఎనుముల రేవంత్ కాదు.. ఎగవేతల రేవంత్‌రెడ్డి అని సిద్దిపేట ఎమ్మెల్యే, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు ఇకపై అలాగే పిలుస్తామన్నారు. మాజీ మంత్రి నిరం జన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రం మర్రికుంటలో 'రైతాంగ ప్రజా నిరసన సదస్సు' నిర్వహించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలకు కట్టుబడకుండా "దేవుండ్ల మీద ఒట్టు.. అడిగినోళ్లకు తిట్లు" అన్నట్టు కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు. పది నెలల కాలంలోనే ప్రజాగ్రహానికి గురైన ప్రభుత్వం ఏదీ లేదని, అది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమేనని అన్నారు. అన్నదాతను అరిగోస పెడుతూ.. రైతులను చెప్పుతో కొడతామన్న మిగతా 7లో..



## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

**నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ**

**సర్వే నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను కలెక్టర్లు పకడ్బందీగా పూర్తి చేయాలి**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క**

7లో..

# కేసీఆర్ పనైపోయింది

## నవంబరు ఒకటిన మూసీ ప్రాజెక్టుకు శంకుస్థాపన : ముఖ్యమంత్రి రేవంత్

- ఆ వెంటనే టెండర్లను ఆహ్వానిస్తాం
- ఈ అంశంపై త్వరలో అఖిలపక్షం
- కేటీఆర్, హరీశ్, ఈటల మీ ప్రతిపాదనలూ తెలపండి
- దీపావళి అంటే చిచ్చుబుడ్లు.. కానీ ఫామ్‌హౌస్‌లోసారాబుడ్లు దొరికాయి
- దావత్ అంటే విదేశీ మద్యం బాటిళ్లు, క్యాసినో కాయిన్లా?
- కేటీఆర్ కోసం హరీశ్‌ను వాడతా



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

మూసీ ప్రక్షాళనపై వెనక్కు తగ్గేదే లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దానిపై ముందుకే వెళతామని ఆయన వ్యాఖ్యానించారు. మూసీ పునరుజ్జీవ పథకానికి సంబంధించిన పనులకు నవంబరు ఒకటిన శంఖుస్థాపన చేస్తామని వెల్లడించారు. అదే నెలలో టెండర్లను ఆహ్వానిస్తామని చెప్పారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన వివిధ అంశాలపై ప్రతిపక్షాలతో చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. త్వరలోనే అఖిలపక్ష సమావేశం నిర్వహిస్తామని వివరించారు. బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు, బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ నుంచి సలహాలు, సూచనలు స్వీకరించేందుకు సైతం సిద్ధమని తెలిపారు. వారు తమ తమ ప్రతిపాదనలతో ముందుకు రావాలని కోరారు. మంగళవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లోగల తన నివాసంలో సీఎం రేవంత్ పాత్రికేయులతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. మూసీ ప్రక్షాళన, దానిపై ప్రతిపక్షాల విమర్శలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీఆర్ఎస్ హయాంలోని అప్పులు, అప్పట్లో జరిగిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం, విద్యుత్ కొనుగోళ్లు, కాళేశ్వరం ప్రాజెక్టుపై విచారణ తదితరాంశాలపై ఆయన ఈ సందర్భంగా తన అభిప్రాయాలను వెల్లడించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావులపైన తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. వారిపై ముఖ్యమంత్రి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. మూసీ పునరుజ్జీవానికి సంబంధించి హైదరాబాద్ బాపూఘాట్ నుంచి పనులను ప్రారంభిస్తామని సీఎం ఈ సందర్భంగా వెల్లడించారు. అక్కడి నుంచి 21 కిలోమీటర్లు వెనక్కి అభివృద్ధి చేస్తామని తెలిపారు. మల్లన్న సాగర్ నుంచి మూసీకి నీటిని తరలిస్తామనీ, ఇందుకోసం టెండర్లను ఆహ్వానిస్తామని అన్నారు. మూసీ అభివృద్ధిపై అధ్యయనం కోసం హైదరాబాద్ మిగతా 6లో..

# కాంగ్రెస్ దాడులను ఎదుర్కొందాం

**బీఆర్ఎస్ శ్రేణులకు కేటీఆర్ పిలుపు**



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

"రెండు రోజులుగా జరుగుతున్న పరిణామాలను కాంగ్రెస్ తమపై చేస్తున్న రాజకీయ వేధింపుల ప్రహసనంగా భావించాల్సి వస్తోంది. ఇకముందు మనపై మరిన్ని వేధింపులు ఉంటాయి. కాంగ్రెస్ చేసే వ్యక్తిగత దాడులు, కుట్రలను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందాం" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిండెంట్ కేటీఆర్ మంగళవారం పార్టీ శ్రేణులకు ఎక్స్ వేదికగా పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి అవినీతి, వైఫల్యాలను ఎత్తిచూపినందుకే బీఆర్ఎసపై ఆయన అసహనంతో ఉన్నారని విమర్శించారు. రేవంత్‌రెడ్డి సర్కారుకు అక్రమ కేసులపై ఉన్నమోజు.. ఆరోగ్యశాఖపై లేకుండా పోయిందని ఆరోపించారు. రోగుల కష్టాలను విస్మరిస్తున్నారని, పెద్దాస్పత్రుల ఆలనా పాలనా చూడటం లేదని, మందుల కొరతను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజలపై విద్యుత్ భారం మోపడాన్ని ప్రధాన ప్రతిపక్షంగా వ్యతిరేకించామని, బహిరంగ విచారణలో పాల్గొని దీనిపై ఈఆర్సీని ఒప్పించలిగామని కేటీఆర్ చెప్పారు. విద్యుత్ చార్జీలపెంపు ప్రతిపా దనను ఈఆర్సీ తిరస్కరించినందుకుగాను బుధవారం బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు జరపాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

## అసలైన దోషులని వెంటనే అరెస్టు చేయాలి..!

6లో..

**చిన్నగూడూరు పోలీస్ స్టేషన్ ఎదుట బాధితుల ఆందోళన**

**పోలీసుల హామీతో ఆందోళన విరమణ**



# వయో వృద్ధులకు ఆరోగ్య ధీమా

**దేశవ్యాప్తంగా 70ఏళ్లు దాటిన వారందరికీ అందుబాటులోకి**




ప్రధాని నరేంద్ర మోడీ మంగళవారం సుమారు రూ. 12820 కోట్లు విలువ చేసే అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. 70 ఏళ్లు పైబడిన వృద్ధులకు అందరికీ తన ప్రభుత్వ ప్రధాన ఆరోగ్య బీమా పథకం ఆయుష్మాన్ భారత్‌ను మోడీ విస్తరించారు. తొమ్మిదవ ఆయుర్వేద దినోత్సవం, ధన్వంతరి జయంత్యుత్సవం సందర్భంగా ఆరోగ్య రంగంలో పలు ప్రోత్సాహక కార్యక్రమాలను కూడా ప్రధాని మోడీ ఆవిష్కరించారు. దేశ రాజధానిలో భారత తొలి అఖిల భారత ఆయుర్వేద ఇన్‌స్టిట్యూట్ రెండవ దశకు కూడా మోడీ ప్రారంభోత్సవం చేశారు. రెండవ దశలో ఒక పంచకర్మ ఆసుపత్రి, ఔషధ తయారీకి ఒక ఆయుర్వేద ఫార్మసీ, ఒక స్పోర్ట్ మెడిసిన్ యూనిట్, ఒక కేంద్ర గ్రంథాలయం, ఒక టి, స్టార్టప్ ఇన్‌క్యుబేషన్ కేంద్రం, 500 సీట్ల ఆడిటోరియం ఉంటాయి. ఆరోగ్య సేవలను మరింతగా అందుబాటులోకి తెచ్చేందుకు 11 ఆరోగ్య సంస్థల్లో డ్రోన్ సర్వీసులను మోడీ ప్రారంభించారు. మిగతా 7లో..

# కెటిఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

**కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్**

**డబుల్ ఇంజన్ ప్రభుత్వంతో ఏపిలో అభివృద్ధి రెట్టింపు**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ తనకు ఇచ్చిన లీగల్ నోటీసులో నిరాధారమైన ఆరోపణలు చేశారని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు. ఫోన్ ట్యాపింగ్, మాదక ద్రవ్యాల అంశంలో తనపై నిరాధారమైన ఆరోపణలు చేశారని కెటిఆర్ ఇటీవల బండి సంజయ్‌కు లీగల్ నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. వారం రోజుల్లోగా తనకు క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో న్యాయమైరమైన చర్యలు తీసుకుంటానని కెటిఆర్ ఆ నోటీసులో పేర్కొన్నారు. అయితే ఇందుకు బండి సంజయ్ జవాబిస్తూ తనపై నిరాధారమైన ఆరోపణలు చేశారని తెలిపారు. దురుద్దేశ్యపూర్వకంగానే తనకు లీగల్ నోటీసులు ఇచ్చారని అన్నారు. తనకు వారం రోజుల్లోగా కెటిఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలని లేదంటే తాను కోర్టుద్వారానే తేల్చుకుంటానని తెలిపారు.

డబుల్ ఇంజన్ ప్రభుత్వంతో ఏపిలో అభివృద్ధి రెట్టింపు: ప్రధానమంత్రి నరేంద్రమోడీ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్‌తో అభివృద్ధి రెట్టింపు మిగతా 3లో..



TIMES OF VARTHA (30-10-2024)MAD_times of varha main (13-2).qxd 10/30/2024 6:33 AM Page 2





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

బుధవారం,
30-10-2024



## గంగాధర్ రెడ్డిని సన్మానించిన సీనియర్ క్రీడాకారులు



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్**

ఇటీవల హైదరాబాద్ లో జరిగిన తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన కె. గంగాధర్ రెడ్డిని ఫతేపూర్ లో సీనియర్ కబడ్డీ, ఖోఖో క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా వ్యవహరిస్తున్న గంగాధర్ రెడ్డి ఎన్నో సంవత్సరాలుగా తన గ్రామ, మండల స్థాయి క్రీడాకారులనే కాకుండా జిల్లా కబడ్డీ అసోసియేషన్ కు ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందించారని తెలిపారు. అంతేకాకుండా ఎంతో మంది క్రీడాకారులను తీర్చిదిద్దేందుకు ఆయన ప్రోత్సాహం చాలా ఉందన్నారు. కబడ్డీ క్రీడారంగాభివృద్ధికి తోడ్పాటు అందిస్తున్న గంగాధర్ రెడ్డి లాంటి వారు క్రీడారంగాభివృద్ధికి ఎంతో అవసరమని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్ బాధ్యులు శ్రావణ్ రెడ్డి, రాజ్ కుమార్, రాజేందర్, మునిరాజ్, శ్రీనివాస్, గంగాధర్, అనిల్, రాజు, హరీష్, సాయిలు పాల్గొన్నారు.

## రుద్రూర్ వ్యవసాయ క్షేత్రంలో చెరుకు, కూరగాయల కొత్త వంగడాలను పరిశీలించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి







### స్థానిక రైతులతో అవగాహన సదస్సు

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ /రుద్రూర్**

నిజామాబాద్ జిల్లా రుద్రూర్ లోని వ్యవసాయ కృషి కేంద్రంలో మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అగ్రికల్చర్, ఆర్టికల్చర్ అధికారులతో కలిసి చెరుకు, కూరగాయల పంటలలో కొత్త వంగడాలపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తహీర్ బిన్ హందన్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతిరెడ్డీ రాజారెడ్డి, నిజామాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ ముప్పా గంగారెడ్డి, కమ్మర్పల్ మార్కెట్ కమిటీ చైర్మన్ నర్సయ్య, వేల్పూరు మార్కెట్ కమిటీ చైర్మన్ ముత్యం రెడ్డి, ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయి బాబా, పీసీసీ డెలిగేట్ గంగశంకర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు నాగేశ్వర్ రావు, ఏడపల్లి మండల అధ్యక్షుడు పులి శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నరేందర్ గౌడ్, బాన్సువాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శేఖర్, రైతులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

బోధన్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మంగళ వారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన అట్లాడుతూ సన్నారకాల ధాన్యం కొనుగోళ్ళకు మద్దతు ఇచ్చేవిధంగా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. జిల్లాలో కొనుగోలు కేంద్రాలు ప్రారంభించమన్నారు.ఈ కార్యక్రమంలో సొసైటీ ఛైర్మెన్ ఉద్మీర్ లక్ష్మణ్, మార్కెట్ కమిటీ చైర్మన్ పద్మదామోదర్, మున్సిపల్ చైర్ పర్సన్ పద్మావతి శరత్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మెన్ చీల శంకర్, కేంద్ర సహకార బ్యాంక్ డైరెక్టర్ శరత్, పిసిసి డెలిగేట్ గంగా శంకర్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభిప్రాయం మేరకే రిజర్వేషన్ల ఖరారుకు ప్రతిపాదనలు










### తెలంగాణ బీ.సీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ వెల్లడి

### నిజామాబాద్‌లో బహిరంగ విచారణ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ

### పకడ్బందీ ఏర్పాట్లు చేసిన జిల్లా యంత్రాంగం

**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ప్రజలు వ్యక్తపరిచిన అభిప్రాయాలు, సలహాలు, సూచనలతో పాటు రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల సామాజిక, ఆర్థిక స్థితిగతుల విశ్లేషణ కోసం ప్రభుత్వం చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే సందర్భంగా వెల్లడయ్యే అంశాలను పరిగణలోకి తీసుకుని స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల దామాషాపై తెలంగాణ బీసీ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర ప్రతిపాదనలతో కూడిన నివేదికను సమర్పిస్తుందని కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ తెలిపారు. ఈ నివేదిక పూర్తిగా శాస్త్రీయ పద్దతిలో ఉండేవిధంగా కమిషన్ చిత్తశుద్ధితో కృషి చేస్తుందని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల వారీగా కల్పించాల్సిన రిజర్వేషన్ల దామాషాపై ఆయా రాజకీయ పార్టీలు, కుల సంఘాలు, ప్రజల నుండి అభ్యర్థనలు స్వీకరించేందుకు వీలుగా తెలంగాణ బీసీ కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ నేతృత్వంలోని సభ్యులు తిరుమలగిరి సురేందర్, రాపోలు జయప్రకాశ్, బాలలక్ష్మిలతో కూడిన బృందం మంగళవారం నిజామాబాద్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిజామాబాద్, కామారెడ్డిలతో కూడిన ఉమ్మడి జిల్లాకు సంబంధించి బహిరంగ విచారణ ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ జరిపింది. బీసీ సంఘాల నాయకులు, వివిధ వర్గాల వారు హాజరై రాతపూర్వకంగా విజ్ఞాపనలు కమిషన్ కు అందిస్తూ, మౌఖికంగా కూడా తమ అభిప్రాయాలను వెల్లడించారు. బహిరంగ విచారణ ప్రక్రియకు హాజరైన వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పర్యవేక్షణలో అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. నిర్దేశిత నమూనాలో అఫిడవిట్‌తో కూడిన వినతులు కమిషన్ కు సమర్పించేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందించేలా హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కమిషన్ విధివిధానాల గురించి చైర్మన్ జి. నిరంజన్ క్లుప్తంగా వివరించారు. స్థానిక సంస్థల పాలక వర్గాల పదవీ కాలం పూర్తయ్యి ఎన్నికలు జరగకపోవడంతో కేంద్రం నుంచి వచ్చే నిధులు నిలిచిపోయాయని అన్నారు. దీంతో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం సమాయత్తం అవుతోందని, ఇందులో భాగంగా స్థానిక సంస్థలలో ఆయా వర్గాలకు కల్పించాల్సిన రిజర్వేషన్లపై అధ్యయనం కోసం బీ.సీ కమిషన్ బహిరంగ విచారణలు నిర్వహిస్తోందని తెలిపారు. నవంబర్ మొదటి వారం నుంచి రాష్ట్రంలో చేపట్టనున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ద్వారా అన్ని వర్గాల ప్రజల ఆర్థిక, సామాజిక స్థితిగతులు వెల్లడి కానున్నాయని, రిజర్వేషన్ల ఖరారుకు సర్వే అంశాలు దోహదపడతాయని ఆశాభావం వెలిబుచ్చారు. బీహార్ రాష్ట్రంలో 62 శాతం బీసీల జనాభా ఉందని, దీని ప్రకారం రిజర్వేషన్లు ఖరారు చేయాలని అక్కడి ప్రభుత్వం భావించగా, ఆ రాష్ట్ర హైకోర్టు నిరాకరణ తెలిపిందని అన్నారు. కర్ణాటక రాష్ట్రంలో సైతం సర్వే నిర్వహించినప్పటికీ గత దశాబ్ద కాలంగా నివేదికను వెల్లడించని పరిస్థితి నెలకొని ఉందన్నారు. వీటన్నింటిని పరిగణలోకి తీసుకుని తెలంగాణ రాష్ట్రంలో పూర్తిగా శాస్త్రీయ పద్దతిలో రిజర్వేషన్ల ఖరారుకు ప్రతిపాదనలు రూపొందించాలని కమిషన్ గట్టి కసరత్తులు చేస్తోందని తెలిపారు. ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సర్వేను పూర్తి చేస్తామని, ఇంటింటికి వచ్చే ఎన్యూమరేటర్లకు సహకరిస్తూ పూర్తి సమాచారంతో కూడిన వివరాలను నమోదు చేయించాలని, ఈ దిశగా ప్రజలను చైతన్యపరచాలని కుల సంఘాల ప్రతినిధులను చైర్మన్ కోరారు. నవంబర్ 13వ తేదీ వరకు సర్వే పూర్తవుతుందని, అనంతరం ఆన్ లైన్ లో డేటాను నిక్షిప్తం చేసి డిసెంబర్ 9 లోగా ప్రభుత్వానికి, రాష్ట్ర హైకోర్టుకు నివేదిక అందజేస్తామని తెలిపారు. బహిరంగ విచారణ సందర్భంగా ముఖ్యంగా విద్య, సామజిక, ఆర్థిక, రాజకీయ విశ్లేషణపై ప్రజలు తమ స్థితిగతులను వెల్లడిస్తూ, రిజర్వేషన్లు కోరుతున్నారన్నారు. కాగా, బహిరంగ విచారణలో నేరుగా కలువలేకపోయిన కుల సంఘాలు, ప్రజలు ఏవైనా సూచనలు, సలహాలు ఇవ్వాలనుకుంటే వచ్చే నెల నవంబర్ 13వ తేదీ, సాయంత్రం 5 గంటల లోగా హైదరాబాద్ లోని బీసీ కమిషన్ కార్యాలయం, ఖైరతాబాద్, జలమండలి, 4వ అంతస్తులో నేరుగా కానీ, పోస్టు ద్వారా కూడా అభ్యర్థనలు పంపవచ్చని సూచించారు.

### ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశాం.. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ.., తెలంగాణ బీసీ కమిషన్ కు విజ్ఞాపనలు సమర్పించేందుకు బహిరంగ విచారణకు హాజరయ్యే వారికి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేశామని, నిర్దేశిత నమూనాలో వినతులు అందించేలా సహకరించేందుకు హెల్ప్ డెస్క్ లు అందుబాటులో ఉంచామని అన్నారు. సామాజిక, ఆర్థిక విశ్లేషణకై సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం ఎన్యూమరేటర్లను, సూపర్వైజర్లను గుర్తించడం జరిగిందని, మాస్టర్ ట్రైనర్లచే వారికి సర్వే అంశాలపై శిక్షణ అందించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఏ ఒక్క కుటుంబం సైతం మినహాయించబడకుండా ప్రతి ఒక్కరి సామాజిక, ఆర్థిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాలను సమగ్రంగా సేకరించేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయడం జరుగుతుందని అన్నారు. కాగా, బహిరంగ విచారణ కోసం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి చేరుకున్న కమిషన్ బృందానికి కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. నిజామాబాద్ రూరల్ శాసన సభ్యులు డాక్టర్ భూపతి రెడ్డి, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంత్ రావు, వివిధ సంఘాల ప్రతినిధులు కమిషన్ కు తమ అభిప్రాయాలను తెలియజేశారు. కమిషన్ బహిరంగ విచారణ ప్రక్రియలో స్పెషల్ ఆఫీసర్ సతీష్, జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# జనాభా ప్రకారమే రిజర్వేషన్లు ఇవ్వాలి

### అదేవిధంగా రిజర్వేషన్లు, బడ్జెట్ కేటాయించాలి

### రెండెకరాల స్థలంలో బీసీ భవన్ నిర్మించాలి

### పూలే, శివాజీ జయంతిలకు సెలవు దినంగా ప్రకటించాలి

### కుల గణన అనంతరం కులాల జనాభా లెక్కలు బహిరంగపరచాలి

### జాతీయ బీసీ సంక్షేమ సంఘ నాయకుడు నాగరాజు నివేదికపై కమిషన్ ప్రశంసలు

### ప్రజా చైతన్యం తేవాలని కమిషన్ చైర్మన్ నిరంజన్ సూచన



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ల దామాషా ఖరారుకు సంబంధించిన అంశంపై తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ మంగళవారం బహిరంగ విచారణ చేపట్టింది. జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ విచారణలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ బీసీల అభ్యున్నతి, సంక్షేమంపై సమగ్ర నివేదికను బీసీ కమిషన్ కు అందించింది. రాజకీయ, విద్య, ఉద్యోగ, ఆర్థిక, సామాజిక రంగాల్లో బీసీ జనాభా ప్రకారం రిజర్వేషన్లు, బడ్జెట్ కేటాయించాలని విన్నవించింది. నిజామాబాద్ జిలాల్లో బీసీ భవన్ నిర్మించాలని, బీసీ స్టడీ సర్కిల్ కు రెండెకరాల స్థలం కేటాయించి స్వంత భవనం నిర్మాణం చేయాలని, కాలేజీ హాస్టళ్ల సీట్లను రెట్టింపు చేయాలని, మహాత్మ జ్యోతిబా పూలే, ఛత్రపతి శివాజీ జయంతులకు సెలవు దినం ప్రకటించాలని వినతి చేసింది. పెండింగ్ లో ఉన్న రియాంబర్స్మెంట్, ఉపకార వేతనాల బకాయిలను కమిషన్ దృష్టికి తీసుకెళ్లింది. సమగ్ర కుల గణన అనంతరం కులాల జనాభా లెక్కలు బహిరంగ పర్చాలని కోరింది. జాతీయ బీసీ సంక్షేమ సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ నివేదికను, సంఘం జిల్లా అధ్యక్షులు కెంపుల నాగరాజు అందించిన సలహాలు, సూచనలను బీసీ కమిషన్ పరిగణనలోకి తీసుకుంది. సంఘం నివేదికపై ప్రశంశలు కురిపించింది. ప్రస్తుత సమయంలో అతి పెద్ద బీసీ సంఘంగా గుర్తించబడుతున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘంపై గురుతర బాధ్యత ఉందని గుర్తు చేసింది. బీసీ లెక్కలు తేలేలా సంఘం తరపున గ్రామ గ్రామాన చైతన్య కార్యక్రమాలు చేపట్టాలని బీసీ కమిషన్ చైర్మన్ జీ. నిరంజన్ సూచించారు. బీసీలందరూ కుల గణనలో పాల్గొనేలా చూడాలని, అప్పుడే సామాజిక, రాజకీయ, ఆర్థిక, ఉద్యోగ, విద్య రంగాల్లో బీసీల వాటా పెరుగుతుందని చెప్పారు. కమిషన్ కు వచ్చిన బీసీల లెక్కల ప్రకారమే తాము చర్యలు తీసుకోగలమనే విషయాన్ని బీసీలు గుర్తించాలన్నారు. అనంతరం బీసీ కమిషన్ సభ్యులైన రాపోలు జయ ప్రకాష్, తిరుమలగిరి సురేందర్, బాల లక్ష్మిలను జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. వచ్చే నెల నవంబర్ 6 నుంచి జరిగే సమగ్ర కుల గణన విజయవంతం చేస్తామని సంఘం నాయకులు మాటిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పోతన్కర్ లక్ష్మీనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగందుల మురళీ, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవంత్, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మణ రావు, ఫోటోగ్రాఫర్ రాజు, జిల్లా నాయకులు మండే మోహన్, ఆంజనేయులు, మెతుకు శివకుమార్ ముదిరాజ్, రఘు రాం, అమంది ప్రవీణ్ కుమార్, శ్యాం, నగేష్ యాదవ్, లక్ష్మణ్, పద్మ సుభాష్, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు నవాతే ప్రతాప్, విజయ్, గణేష్ యాదవ్, కిరణ్ పాల్గొన్నారు.

# దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్ అమలు చేయాలి

### బిఎల్‌ఎఫ్ చైర్మన్ నల్ల సూర్య ప్రకాష్



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ**

కుల జనగనణతో బిసి కులాల జనాభా దామాషా ప్రకారం చట్టసభల్లో రిజర్వేషన్ అమలు చేయాలని బిఎల్ఎఫ్ చైర్మన్ నల్లా సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజంలో 93% ఉన్న బిసి ఎస్సీ ఎస్టీ మత మైనారిటీలు అగ్రకులపేదలైన బహుజన ప్రజలకు జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో సమాన వాటా పంపిణీ చేయాలని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ఎఫ్ రాష్ట్ర చైర్మన్ నల్లా సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ రోడ్లు, భవనాల అతిథి గృహంలో నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా బహుజన లెఫ్ట్ ఫ్రంట్ బిఎల్ఎఫ్ కమిటి సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న కుల జనగణమనతో బిసి కులాల జనాభా దామాషా ప్రకారం పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు ప్రాతినిధ్యం కల్పించాలని డిమాండ్ చేశారు. చట్టసభల్లో ప్రాతినిధ్యం లేని కొన్ని బిసి కులాలు ఎస్సీ, ఎస్టీల కంటే రాజకీయ, ఆర్థిక, సామాజిక సాంస్కృతికంగా అత్యంత వేపుకు బాట తనాన్ని అనుభవిస్తున్నారని దానికి కారణం ఇప్పటి వరకు దేశాన్ని, రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ బిజెపి టీఆర్ఎస్ టిడిపి వైసిపి తదితర ఆధిపత్య రాజకీయ పార్టీలేనని విమర్శించారు. బిఎల్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ లు దండి వెంకట్, వనం సుధాకర్, రాష్ట్ర నాయకులు ఎస్. సిద్ధి రాములు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు, ఐదు సంవత్సరాలకుగాను లక్ష కోట్ల రూపాయలను బిసి కులాల ఆర్థికాభివృద్ధి కోసం కేటాయిస్తామని, ప్రభుత్వ వివిధ కాంట్రాక్ట్ పనుల్లో 42% రిజర్వేషన్లు అమలు చేస్తామని వాగ్దానం చేశారని తెలిపారు. అదేవిధంగా కుల జనగణన ద్వారా బిసి కులాలకు అసెంబ్లీ, పార్లమెంట్ లాంటి చట్టసభలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఎఫ్ రాష్ట్ర నాయకురాలు సబ్బని లత, మేత్రి రాజశేఖర్, మారోజు సునిల్ కుమార్, బిఎల్ఎఫ్ నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా నాయకులు కె. శ్రినివాస్, వడ్ల సాయి కృష్ణ, జబ్బార్ నాయక్, దండు జ్యోతి, నాగరాపు ఎల్లయ్యా, బి. జగదీష్, మోషిన్, చంద్ర గౌడ్, జి. శ్రీమాన్, ఎస్. డి. సయ్యద్ పాల్గొన్నారు.





టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
30-10-2024



# సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు విస్తృత ఏర్పాట్లు






### కలెక్టర్లకు దిశానిర్దేశం చేసిన డిప్యూటీ సీఎం, మంత్రులు

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ, కుల వివరాల సేకరణకై ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే కోసం క్షేత్రస్థాయిలో విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క సూచించారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్ బాబు, సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఏ. శాంతికుమారి, సందీప్ కుమార్ సుల్తానియాలతో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆయా జిల్లాల కలెక్టర్లతో సమీక్ష జరిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్ష్యాలు, విధివిధానాలు, కార్యాచరణ గురించి వివరిస్తూ, సర్వే విజయవంతానికి చేపట్టాల్సిన చర్యలపై మార్గనిర్దేశం చేశారు. ఎంతో ప్రాధాన్యతతో కూడిన ఈ కార్యక్రమంలో అందరిని భాగస్వాములు చేస్తూ సర్వేను సమగ్రంగా జరిపించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి దోహదపడాలన్న సమున్నత ఆశయంతో ప్రభుత్వం ఈ సర్వేను చేపడుతోందని అన్నారు. సర్వే కోసం ఆయా బ్లాక్ ల వారీగా ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లను గుర్తించాలన్నారు. 2011 జనాభా గణన అనుసారంగా ఎన్యూమరేషన్ బ్లాక్ లను ఏర్పాటు చేసుకోవాలని, కొత్తగా ఏర్పడిన కాలనీలు ఉంటే బ్లాక్ లను అప్ డేట్ చేసుకోవాలని అన్నారు. 150 కుటుంబాలకు ఒకరు చొప్పున ఎన్యుమరేటర్లకు నియమించాలని, పది మంది ఎన్యుమరేటర్లకు ఒకరు చొప్పున సూపర్వైజర్లను సర్వే ప్రక్రియ పర్యవేక్షణ కోసం గుర్తించాలన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు రెమ్యూనరేషన్ చెల్లించడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క కుటుంబం సైతం మినహాయించబడకుండా ప్రతి ఎన్యుమరేషన్ బ్లాక్ లో ఇంటింటి సర్వే జరిగేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రణాళిక శాఖ ఈ సర్వేకు నోడల్ విభాగంగా వ్యవహరిస్తుందని, క్షేత్రస్థాయిలో ప్రతి మండలానికి ఒక నోడల్ ఆఫీసర్ గా జిల్లా స్థాయి అధికారిని నియమించాలని, అదనపు కలెక్టర్ జిల్లా నోడల్ అధికారిగా వ్యవహరించాలని, సర్వే విజయవంతానికి కలెక్టర్లు స్వీయ పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలకు వెళ్లిన వారి వివరాలను కూడా సర్వే సందర్భంగా సేకరించాలన్నారు. ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు మాస్టర్ ట్రైనర్లచే శిక్షణ ఇప్పించాలని, సర్వే నిర్వహణ కోసం అవసరమైన మెటీరియల్ ను ఎన్యుమరేటర్లకు సమకూర్చాలని అన్నారు. సర్వే కోసం ఎన్యుమరేటర్లు వచ్చే సమయానికే ప్రజలు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ధరణి పాస్ బుక్కులను వారి దగ్గర ఉంచుకునేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. సర్వే కోసం వెళ్లిన సమయంలో ఎన్యుమరేటర్లు హుందాగా వ్యవహరించాలని, సర్వే ప్రధాన ఉద్దేశ్యాన్ని తెలియజేయాలని, ప్రశ్నావళికి అనుగుణంగానే సమాచారం సేకరణ జరపాలన్నారు. సేకరించిన వివరాలు గోప్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమాచారాన్ని ఆన్ లైన్లో నిక్షిప్తం చేసేందుకు సరిపడా ఆపరేటర్లను నియమించి వారికి శిక్షణ ఇప్పించాలన్నారు. ఆన్ లైన్లో వివరాల నమోదులో తప్పిదాలు, లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలని, సకాలంలో ఈ ప్రక్రియను పూర్తి చేయించాలని సూచించారు. సర్వేకు సంబంధించిన ప్రగతిని రోజువారీగా పర్యవేక్షించాలని, అన్ని శాఖలను సమన్వయపరుస్తూ ఇంటింటి సమగ్ర కుటుంబ సర్వే విజయవంతానికి కృషి చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, ట్రైనీ కలెక్టర్ సంకేత్ కుమార్, జెడ్పి సీఈఓ ఉష, ఆర్డీఓలు రాజేంద్ర కుమార్, రాజాగౌడ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జాన్కంపేట్‌లో పోషకహారంపై శిక్షణ తరగతులు





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

తీవ్రస్థాయిలో పోషకాల లోపంతో బాధపడుతున్న పిల్లలను గుర్తించి వారి పెరుగుదలను అంచనా వేయాలని జిల్లా స్త్రీ శిశు సంక్షేమ అధికారిని రసూల్ బీ అన్నారు. ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామశివారులోగల రైతు వేదికలో మంగళవారం ఎడపల్లి, రెంజల్, జాన్కంపేట్ క్లస్టర్లకు చెందిన అంగన్వాడీ టీచర్లకు, ఏఎన్ఎం,ఆశాలకు పర్యవేక్షణతో కూడిన అనుబంధ పోషకాహార శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా మహిళా శిశు సంక్షేమ అధికారిని రసూల్ బీ,ఎడపల్లి పిహెచ్సి వైద్యురాలు డా. షాహిస్తా ఫిరదౌస్ లు హాజరై పలు అంశాలపై శిక్షణనిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...6నుండి 59నెలల చిన్నారులు పోషకాహర లోపంతో బాధపడుతున్న వారిని గుర్తించి, ఆకలి పరీక్ష చేయాలని,వారికి అదనపు ఆహారాన్ని ఇవ్వాలని అన్నారు.ఆకలి పరీక్షల్లో ఉత్తీర్ణుడు కాకపోతే వారిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు పంపించాలని, తల్లిదండ్రులు అదనపు ఆహారాన్ని అందజేసే విధంగా అంగన్వాడీ టీచర్ పర్యవేక్షణలో, ఆరోగ్య కార్యకర్త, ఆశా కార్యకర్త పర్యవేక్షణలో చూడాలని సూచించారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ,ఆరోగ్య శాఖల పరస్పర సహకారంతోనే ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందని తెలిపారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సామ్, మామ్ పిల్లలు గుర్తించి వారికి సరైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సిబ్బందికి ఆదేశించారు. తల్లికి పోషకాహార ప్రాముఖ్యత,కీలక ఫలితాలను మానిటర్ చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ సూపర్వైజర్లు ప్రమీల,విజయ రాణి ,పోషణ్ అభియాన్ కో ఆర్డినేటర్ రాంబాబు, నరేష్, ఆరోగ్య సిబ్బంది, ఆశకార్యకర్తలు,అంగన్వాడీ టీచర్లు, పాల్గొన్నారు.

## స్టేట్ లెవెల్ బాస్కెట్బాల్ ఛాంపియన్షిప్‌కు ఎన్‌జిఎస్ విద్యార్థి శ్రీనిత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

తెలంగాణ రాష్ట్ర స్థాయి అంతర్ పాఠశాలల అండర్ 17 బాస్కెట్బాల్ ఛాంపియన్షిప్ కు నవ్యభారతి గ్లోబల్ స్కూల్ విద్యార్థి శ్రీనీత ఎంపికైనట్లు చైర్మన్ క్యాతం సంతోష్ కుమార్, కరెస్పాండెంట్ శ్రీదేవి, ప్రిన్సిపల్ ఆంథోనీ తెలిపారు. మంగళవారం నిజామాబాద్ జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో స్థానిక డిఎస్ఏ మైదానంలో నిర్వహించిన అండర్ 17 జిల్లా బాస్కెట్బాల్ ఎంపికల్లో అద్భుత ప్రతిభ కనబరిచిన శ్రీనిత జిల్లా జట్టులో చోటు సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ సంతోష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో రాణించిన స్ఫూర్తితో రాష్ట్ర స్థాయిలో సైతం రాణించి జిల్లాకు, పాఠశాలకు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరధారుఢ్యం పెరుగుతుందని, రాబోవు రోజుల్లో సర్టిఫికెట్ ప్రాధాన్యత పెరిగిందని, అందుకే తమ పాఠశాలలో ప్రతి విద్యార్థులకు విశాలమైన మైదానంలో ప్రతిరోజు క్రీడలలో తర్ఫీదును ఇస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎన్జీఎస్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో రాష్ట్ర స్థాయికి ఎంపికైన శ్రీనితను మెమెంటోతో ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఆర్ లత, వైస్ ప్రిన్సిపల్ సరిత, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని పరిశీలించిన చైర్మన్ రాజిరెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్

బోధన్ పట్టణంలోని రాకాసి పేట్ లో గల గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతి రెడ్డి,రాజిరెడ్డి మంగళవారం పరిశీలించారు. గ్రంథాలయంలోని విద్యార్థులతో,సిబ్బందితో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయంలో సౌకర్యాలు ఏమైనా కావాలంటే తనను సంప్రదించాలని గ్రంథాలయ సిబ్బందిని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు శరత్ రెడ్డి, ఇమ్రాన్ తదితరులు ఉన్నారు.

## కెటిఆర్ బహిరంగ క్షమాపణ చెప్పాలి

అవుతుందని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తెలిపారు. విశాఖపట్నంలో మంగళవారం జరిగిన రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పది లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలను సృష్టించే మా లక్ష్యంలో భాగంగా 110 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను పంపిణీ చేశామని అన్నారు. ప్రధాని మోడీ హయాంలో భారతదేశ ఆర్థిక వ్యవస్థ పదకొండవ స్థానం నుండి ఐదవ అతిపెద్ద స్థానానికి పెరిగిందని వెల్లడించారు. ప్రధాని మోడీ ఆత్మ నిర్భర్ భారత్ దృష్టి, మనల్ని మరింత స్వావలంబన చేసేలా చేస్తుందని పేర్కొన్నారు. రాజకీయాలు పక్కనపెట్టి అందరూ కలిసికట్టుగా ఆంధ్రా అభివృద్ధికి కృషి చేయాలని, ఇందుకు కేంద్ర ప్రభుత్వం కూడా పూర్తి సహకారం అందిస్తుందని సంజయ్ తెలిపారు. బీఆర్ఎస్ పార్టీలో కేటీఆర్, హరీశ్‌రావుల మధ్య పంచాయతీ నడుస్తోందని అన్నారు.

# జనవాసాల మధ్య క్రాకర్స్ దుకాణాలు నిర్వహించరాదు



నిజామాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నర్సింగరావు






టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

ప్రజల భద్రత దృష్ట్యా నియమ నిబంధనలను అనుసరిస్తూ జనవాసాలు ఉండే చోట టపాకాయల దుకాణాలు నిర్వహించరాదని నిజామాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నర్సింగ్ రావు సూచించారు. విధి నిర్వహణలో భాగంగా దీపావళి పండుగను పురస్కరించుకొని నిజామాబాద్ అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో కంటేశ్వర్ లోని పాలిటెక్నిక్ గ్రౌండ్ లో ఏర్పాటుచేసిన ప్రభాకాయల దుకాణాల సముదాయాన్ని, కిషన్ గంజ్ ప్రాంతంలో నిర్వహిస్తున్న క్రాకర్స్ దుకాణాలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే తగిన చర్యలు తప్పవన్నారు. ఏది ఏమైనప్పటికి ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని క్రాకర్స్ దుకాణదారులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. తరచూ జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని అగ్నిమాపక శాఖ ఆదేశాలు సూచనలను పాటించాలన్నారు. ఇప్పటికైనా దూర ప్రాంతాలలో జనావాసాలు లేని చోట్లలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

# ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సాయి బాబా గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆర్మూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గా సాయి బాబా గౌడ్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి, బోధన్ నియోజకవర్గ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి జిల్లా కేంద్రంలోని ఆయన నివాస గృహంలో సాయి బాబా గౌడ్ కు నియామక ప్రత్రాన్ని అందజేశారు. అనంతరం సాయి బాబా గౌడ్ మాట్లాడుతూ ఈ భాద్యతలు అప్పగించిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా ఇందుకు సహకరించిన పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ చైర్మన్ మానాల మోహన్ రెడ్డికి, ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కేశ వేణు పాల్గొని సాయి బాబా గౌడ్ ను అభినందించారు.



# ముసాయిదా ఓటరు జాబితా వెల్లడించిన అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్

Statement Showing the details of General Electors, NRI Electors & Service Electors as per SSR-2025 Draft Electoral Roll w.r.t.01.01.2025 in Nizamabad District published on 29.10.2024

| No. & Name of AC | No. of PSs | General Electors (Including NRI) | | | | NRI Electors (Overseas) | | | | Service Electors | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | Male | Female | Others | Total | Male | Female | Others | Total | Male | Female | Total |
| 011-Armoor | 219 | 99408 | 114170 | 6 | 213584 | 8 | 1 | 0 | 9 | 126 | 4 | 130 |
| 012-Bodhan | 246 | 107153 | 117677 | 5 | 224835 | 13 | 0 | 0 | 13 | 166 | 5 | 171 |
| 014-Banswada | 259 | 94312 | 103652 | 14 | 197978 | 4 | 1 | 0 | 5 | 195 | 5 | 200 |
| 017-Nizamabad (Urban) | 301 | 147699 | 158608 | 42 | 306349 | 10 | 1 | 0 | 11 | 64 | 3 | 67 |
| 018-Nizamabad (Rural) | 293 | 120975 | 137984 | 6 | 258965 | 21 | 2 | 0 | 23 | 186 | 5 | 191 |
| 019-Balkonda | 247 | 105620 | 122981 | 4 | 228605 | 25 | 5 | 0 | 30 | 70 | 1 | 71 |
| Total | 1565 | 675167 | 755072 | 77 | 1430316 | 81 | 10 | 0 | 91 | 807 | 23 | 830 |

రాజకీయ పార్టీల ప్రతినిధులకు జాబితా ప్రతుల అందజేత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎస్ఎస్ఆర్ - 2025లో భాగంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను నిర్వహించిన మీదట ముసాయిదా ఓటరు జాబితాను వెలువరించడం జరిగిందని అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని తన ఛాంబర్లో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు అదనపు కలెక్టర్ ముసాయిదా ఓటరు జాబితా ప్రతులను అందజేశారు. అన్ని ఈ.ఆర్.ఓ, ఏ.ఈ.ఆర్.ఓ కార్యాలయాల్లోనూ డ్రాఫ్ట్ రోల్ ను ప్రచురించడం జరిగిందని వెల్లడించారు. ముసాయిదా ఓటరు జాబితాకు సంబంధించి ఏవైనా అభ్యంతరాలు ఉంటే నవంబర్ 28 తేదీ లోపు తెలియజేయవచ్చని అదనపు కలెక్టర్ సూచించారు. డ్రాఫ్ట్ రోల్ విడుదల కార్యక్రమంలో ఎన్నికల విభాగం పర్యవేక్షకుడు పవన్ ఉన్నారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం,
30-10-2024


## ఆరునెలలకొసారి టీకాలు వేస్తే, వ్యాధిని సమూలంగా నివారించవచ్చు



గాలికుంటువ్యాధి నివారణ టికాల సందర్బంగా పశువైద్య డాక్టర్

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్

ఆరునెలల ఒకసారి టీకాలు వేస్తె, వ్యాధిని సమూలంగా నివారించవచ్చని, పశువులకు గాలికుంటువ్యాది నివారణ టీకాల సందర్భముగా, మాక్లూర్ మండల పశువైద్య డాక్టర్ కిరణ్ దేశ్ పాండే అన్నారు. మాక్లూర్ మండల గుంజలి గ్రామంలో,పశువులకు పశువైద్యశాఖ, పశు వర్ధకశాఖ ఆధ్వర్యములో, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న ఈ టీకాలు,పశు వైద్యడాక్టర్లు ఉమామ సాహెర్,కిరణ్ దేశ్ పాండే లు, ఆవులకు, గేదలకు వేశారు.ఈ టీకాలు పశువులకు వేయించడం వలన,పశువులలో పునరోత్పత్తి తగ్గకుండా ఉంటుందని, డాక్టర్స్ తెలియజేశారు. కార్యక్రమంలో. వీరితోపాటు.టి వినిత వియల్ఒ, ఆర్ కల్యాణి జెవిఒ, అహ్మద్ పాషా వివి, ఆఫీస్ సబార్నేట్స్ శ్యామాల, పుష్ప,,మహేశ్వరి, గంగాధర్. గోపాలామిత్ర సుదీర్, బేగ్, నీలిమ, పశువుల యజమానులు పాల్గొన్నారు.

## సిసిఎస్ ఏసిపి నాగేంద్ర చారి ఆధ్వర్యంలో హ్యూమన్ ట్రాఫికింగ్ పై అవగాహన



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

ముబారక్ నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హ్యూమన్ ట్రాఫికింగ్ పై పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సిసిఎస్ ఏసిపి ఎస్. నాగేంద్ర చారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ నిజామాబాదు వారు హై స్కూల్ పిల్లలకు హ్యూమన్ ట్రాఫికింగ్, లేబర్ ట్రాఫికింగ్, ఈవ్ టీసింగ్, బాల్య వివాహాలు, చైల్డ్ సెక్సువల్ అబ్యుజ్, సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమంలో వివరించారు. అదేవిదంగా ఎమర్జెన్సీ రెస్పాన్స్ 1091/181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098/112, డైల్ 100, సైబర్ క్రైమ్, డైల్ 1930, రోడ్ సాఫ్ట్ తదితర అంశాలపై సిసిఎస్ ఏసీపీ ఎస్. నాగేంద్ర చారీ, సీసీఎస్ ఇన్స్పెక్టర్ సురేష్, కానిస్టేబుల్ నరేష్ కుమార్ విద్యార్థులకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## 5న ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సర్వసభ్య సమావేశం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నవంబర్ 5న ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ మద్దుకూరి సాయిబాబు తెలిపారు. ఈ సమావేశం నగరంలోని దుబ్బలో గల బంగారు మైసమ్మ ఆలయ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. సేవా కార్యక్రమాలకు సంబంధించిన అంశాలు మనశ్శాంతి కోవెల ఆశ్రమ ట్రస్ట్ కి సంబంధించి కమిటి ఏర్పాటు చేయనున్నట్లు ఆ సంస్థ అధ్యక్ష కార్యదర్శులు చిట్టిమిల హరిప్రసాద్, మద్దుకూరి సాయిబాబు తెలిపారు. ఈ సమావేశంలో ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ కార్యవర్గం, కార్యవర్గ సభ్యులందరూ పాల్గొనలన్నారు. సంస్థ సేవా కార్యక్రమాల్లో యువత స్వచ్ఛందంగా పాల్గొనాలనుకునేవారు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు దారం గంగాధర్, చందా జగన్ మోహన్, పట్టేవార్ శ్రీనివాస్, రాచర్ల రాజేష్ శర్మ , రాజు, పాల్గొన్నారు.

## కానిస్టేబుల్స్ న్యాయపరమైన డిమాండ్లను పరిగణలోకి తీసుకోవాలి

### డిస్మిస్, సస్పెండ్ ను ఎత్తివేసి మళ్ళీ విధుల్లోకి తీసుకోవాలి

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



గత కొద్ది రోజులుగా టీజీఎస్పి కానిస్టేబుల్స్ చేస్తున్న నిరసనలపై నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఘాటు గా స్పందించారు. శాంతి భద్రతలు కాపాడాల్సిన పోలిసన్నలు రోడ్డెక్కి ధర్నాలకు దిగితే వారి మానసిక క్షోభ అర్థం చేసుకోకుండా ప్రభుత్వం వారిపై కక్ష సాధింపు చర్యలు తీసుకోవడం అన్యాయం అని అన్నారు. పునర్విభజన వల్ల తమకు అన్యాయం జరుగుతుందని కుటుంబాలకు దూరం అవుతున్నామని, వారి భార్య పిల్లలు రోడ్డెక్కితే వారి వ్యక్తిగత జీవితాలను అర్థం చేసుకోకుండా 39 మంది కానిస్టేబుల్స్ ను సస్పెండ్ చేయడం, 10 మందిని డిస్మిస్ చేయడం అన్యాయమని, దీనిని పూర్తిగా ఖండిస్తున్నాం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం టీజీఎస్పి కానిస్టేబుల్స్ న్యాయపరమైన డిమాండ్స్ ను పరిగణలోకి తీసుకొని వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేసారు. అదేవిధంగా సస్పెండ్ చేసిన 39 మందిని, డిస్మిస్ చేసిన 10 మందిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు.

## బిజెపి మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు



టైమ్స్ ఆఫ్ వార్త -చింతకాని

వ్యవసాయ రుణాల మాఫీకి తెల్ల రేషన్ కార్డు ఆధారం దేనికని, ఆనాడు తెల్ల రేషన్ కార్డు ద్వారానే ప్రభుత్వం రైతులకు వ్యవసాయ రుణాలు ఇచ్చిందా, ఇదంతా కాలయాపన కోసమేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఘాటుగా విమర్శించారు. మండల పరిధిలోని ప్రొద్దుటూరు గ్రామంలో సిపిఎం 9వ మండల మహాసభ మంగళవారం జరిగింది. ఈ మహాసభకు అధ్యక్ష వర్గంగా వత్సవాయి జానకి రాములు, ఆలస్యం రవి, అరుణ వ్యవహరించారు. తొలుత మహాసభల ప్రారంభ సూచికంగా సిపిఎం సీనియర్ నాయకులు తెగుళ్ల నాగులు సిపిఎం పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం జరిగిన మహాసభలో పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎన్నికల సమయంలో అనేక వాగ్దానాలు చేసిందని, కానీ ఆ వాగ్దానాలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు. రైతుల రుణమాఫీ పై క్యాబినెట్ కమిటీ నిర్ణయం చేసి అమలు చేయవచ్చునన్నారు. తమ అధికారంలోకొస్తే రైతు భరోసా రూ. 15 వేలు, రైతు రుణమాఫీ రెండు లక్షల పూర్తిగా చేస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ ఆ హామీలను అమలు చేయకుండా కాలయాపన చేయటం దేనికంటూ ప్రశ్నించారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 2 లక్షల రుణమాఫీ పై రాష్ట్రంలో ఎక్కడకు వెళ్లిన దేవుళ్ళపై ప్రమాణం చేశాడని ఎద్దేవా చేశారు. కొంతమందికి రుణమాఫీ చేసి అందరికీ రుణమాఫీ చేసినట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం దారుణం అన్నారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తాము వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను ఖమ్మంలో ఘోరావ్ చేస్తే స్పష్టమైన సమాధానం చెప్పలేదన్నారు. ప్రజలను మోసం చేస్తే బీఆర్ఎస్ కు పట్టిన గతే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు పడుతుందని హెచ్చరించారు. దుమ్ముగూడెం ప్రాజెక్టు సాధన కోసం వెయ్యి మంది రైతులతో తాము పాదయాత్ర చేశామని తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పట్ల సొంత జిల్లాలో ముగ్గురు మంత్రులుగా ఉండి కూడా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆయన వారిని ప్రశ్నించారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రాజెక్టుల నిర్మాణం కోసం ఆనాడు కాంగ్రెస్ పార్టీ ప్రస్తుత డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో కమిటీ వేసిందని, ఆ కమిటీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిస్టు బలం పెరుగుతుందన్నారు. పక్కనే గల శ్రీలంకలో కమ్యూనిస్టు పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మతం పేరుతో రాజకీయాలు చేస్తుందని, ఈ మతోన్మాద రాజకీయాలను ప్రజలు తిప్పి కొట్టాలని లేకపోతే దేశానికి ప్రమాదం జరుగుతుందని హెచ్చరించారు. నిరుద్యోగ సమస్య రోజురోజుకి విపరీతంగా పెరిగిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉత్తరప్రదేశ్ లో బిజెపి ప్రభుత్వం గంగా నది నీటితో శివాలయాలను శుద్ధి చేస్తామని ప్రకటించినందని, ఈ గంగా నది నీటిని తీసుకువెళ్లే రహదారులలో ముస్లిం మైనార్టీల పేర్లతో షాపులు ఉంటే దాడులు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం దారుణం అన్నారు. సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి భౌతిక గాయాన్ని జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థులు తీసుకెళ్లి నివాళులర్పించారని, అంతటి ఘనత ఈ దేశంలో మరెవ్వరికీ దక్కలేదన్నారు. నిర్బంధాలను ఎదుర్కొంటూ పోరాటరంగంలో నిలబడాలన్నారు. భవిష్యత్తు అంతా కమ్యూనిస్టులదేనని, సిపిఎం శ్రేణులు ఈ వాస్తవాలను గ్రహించి నిరుత్సాహ పడకుండా ప్రజలలో ఉంటూ నిర్బంధాలను ఎదుర్కొంటూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఒడిశాలో ముస్లింలు తమ పొలాలు అమ్ముకోవాలంటే ముఖ్యమంత్రి అనుమతి తీసుకోవాలని బిజెపి ప్రభుత్వం చట్టం చేయబోతుందని ఇది ఎక్కడ న్యాయం అంటూ ఆయన ప్రశ్నించారు. తొలుత సంతాప తీర్మానాన్ని సిపిఎం మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు ప్రవేశపెట్టారు. మండల మహాసభ నివేదికను గోపాలరావు ప్రవేశపెట్టారు. ఈ మహాసభలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్న వెంకటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, బొంతు రాంబాబు, చింతలచెరువు కోటేశ్వరరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ సిపిఎం సీనియర్ నాయకులు సామినేని రామారావు, సిపిఎం మధిర రూరల్, ఎర్రుపాలెం కార్యదర్శులు మందా సైదులు, మద్దాల ప్రభాకర్ సిపిఎం సీనియర్ నాయకులు పాపినేని రామ నర్సయ్య, శీలం నరసింహారావు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

### నూతన మండల కార్యదర్శి ఎన్నిక

మండల పరిధిలో కోడుమూరు గ్రామానికి చెందిన రాచ బండి రాముని సిపిఎం మండల కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కమిటీ 24 మంది మండల కమిటీ సభ్యులతో ఎన్నుకోవడం జరిగింది. మండల కమిటీ సభ్యులుగా మడిపల్లి గోపాలరావు, వత్సవాయి జానకి రాములు, మద్దిని బసవయ్య ,యజ్ఞ నారాయణ ,గడ్డ రమణ, దేశ బోయిన ఉపేందర్, ఇంకా మరికొందరితో ఈ కమిటీ లో ఎన్నికయ్యారు.

## రైతులకు సాగు చట్టాలు,న్యాయ సహాయంపై అవగాహన




టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

మండలంలోని సండ్రోన్ పల్లి లోని రైతు వేదికలో మంగళవారం మండల పరిధిలోని రైతులకు జిల్లా సీనియర్ సివిల్ జడ్జి,న్యాయ సేవా అథారిటీ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి రైతు సాగు చట్టాలు, న్యాయ సహాయ విధానాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆర్ఓఆర్ చట్టం,సవరణలు,విత్తన చట్టం,భూ సంస్కరణలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. జిల్లా వ్యవసాయ అధికారి జి కల్పన మాట్లాడుతూ, ప్రభుత్వ పరంగా వ్యవసాయ శాఖ ద్వారా అమలయ్యే వివిధ పథకాలపై అవగాహన కల్పించారు. చెన్నూరు ఏడిఏ బానోత్ ప్రసాద్ మాట్లాడుతూ రైతులు విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసినప్పుడు తప్పని సరిగా సంబంధిత డీలరు నుండి రసీదు పొంది, పంట కాలం పూర్తయ్యేవరకు దానిని భద్రపరచుకోవాలని, అప్పుడే పంటకు విత్తనం ద్వారా నష్టం వాటిల్లినప్పుడు చట్ట పరంగా న్యాయం పొందవచ్చునని తెలిపారు. మండల వ్యవసాయ అధికారి జి కిరణ్మయి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలైన రైతు బీమా,రైతు భరోసా, పిఎం కిసాన్,రైతు రుణ మాఫీ వంటి పథకాలు, చట్ట భద్రత పై అవగాహన కల్పించారు. న్యాయ సేవా డిఫెన్స్ కౌన్సిల్ అధికారి ఎండి సందాని రైతులు సాగు చట్టాలు తెలుసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండలంలోని ఏఈఓ లు ముత్యం తిరుపతి, కనకరాజు,ఈజీఎస్ ఏపీఓ రజియా సుల్తానా, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఈద లింగయ్య,మాజీ సర్పంచులు కోట రాయలింగు,సోదరి పున్నం,తిరుపతి, రైతులు గుర్రం శ్రీనివాస్, రాయమల్లు, రామచందర్, కమల మనోహరరావ్, ఫిరోజ్,పెంచల రాజలింగు,హనుమంత్ రెడ్డి,మండల పరిధిలోని విత్తన, ఫెర్టిలైజర్ డీలర్లు వెంకటేష్,శంకర్, మల్లేష్,శ్యామ్,సతీష్ లు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లా స్థాయి హాకీ జట్ల ఎంపికలు పూర్తి




### నవంబర్ 1న జరిగే ఉమ్మడి జిల్లా స్థాయి టోర్నమెంట్ కు సిద్ధం

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీల్లో భాగంగా నిర్వహించిన నిజామాబాద్ జిల్లా స్థాయి అండర్ 14, 17 బాల బాలికల జిల్లా జట్ల ఎంపికల ప్రక్రియ పూర్తయింది. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఆర్మూర్ లోని జావిద్ భాయ్ మినీ స్టేడియంలో ఈ ఎంపికలు నిర్వహించారు. నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రాంతాలకు చెందిన పాఠశాలల విద్యార్థులు ఇందులో పాల్గొన్నారు. వీరిని జట్లుగా విభజించి మ్యాచ్ లు నిర్వహించారు. ఈ మ్యాచ్ లో అద్భుత ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను జిల్లా జట్టుకు ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా జట్టు నవంబర్ 1న నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని డీఎస్ఏ మినీ స్టేడియంలో నిర్వహించనున్న నిజామాబాద్, కామారెడ్డి ఉమ్మడి జిల్లా స్థాయి టోర్నమెంట్ లో ప్రాతినిధ్యం వహించనున్నట్లు హాకీ అసోసియేషన్ సెక్రటరీ సదమస్తుల రమణ తెలిపారు. ఈ ఎంపికలకు అసోసియేషన్ సభ్యులు, ఫిజికల్ డైరెక్టర్లు సదమస్తుల రమణ, పింజ సురేందర్, దండుగుల చిన్నయ్య, డాక్టర్ పందిరి స్వామి కుమార్, నగేష్ తదితరులు నిర్ణయితలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ గోపిరెడ్డి, పీ ఈ టీ శ్రీకాంత్, పూర్వ క్రీడాకారిణి పి. రాణి, ఉపాధ్యాయుడు ఆకుల గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పదవి విరమణ అధికారికి ఘన సన్మానం



టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

సింగరేణి ఏరియా సివిల్ విభాగం డిజిఎం గా విధులు నిర్వహించి అక్టోబర్ లో పదవీ విరమణ పొందబోతున్న ఏరియా సివిల్ ఇంజనీరింగ్ విభాగం డిజిఎం డి శ్రీనివాసులు లను ఘనంగా సన్మానించారు. మంగళవారం ఏరియా సివిల్ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో సింగరేణి అధికారులు, సివిల్ విభాగం కార్మికులు శ్రీనివాసులు లను శాలువా తో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను, బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమానికి డివైఎస్పి జయప్రకాష్ అధ్యక్షత వహించగా, సివిల్ ఇంచార్జ్ డిజిఎం రాము నాయక్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి పిట్ కార్యదర్శి కలువల శ్రీనివాస్, సూపర్వైజర్లు ప్రదీప్ కుమార్, జెట్టి రాకేష్ లు హాజరు ఈ సందర్భంగా డివైఎస్పి జయప్రకాష్ మాట్లాడుతూ, కార్మిక సంక్షేమం కొరకు డిజిఎం శ్రీనివాసులు అనునిత్యం పాటుపడేవారని తెలిపారు. సివిల్ విభాగం ఏఐటియుసి పిట్ కార్యదర్శి కలువల శ్రీనివాస్ మాట్లాడుతూ, ఉద్యోగికి పదవి విరమణ సహజమైనదని శ్రీనివాసులు లాంటి మంచి అధికారికి వీడ్కోలు పలకడం బాధగా ఉన్నప్పటికీ, వారి శేష జీవితం సుఖంగా ఉండాలని కోరుకున్నారు. సివిల్ విభాగానికి నూతనంగా బదిలీపై ఇంచార్జ్ డిజిఎం రాము నాయక్ మాట్లాడుతూ, డిజిఎం శ్రీనివాసులు తో తనకు మంచి అనుబంధం ఉందని, ఆయన స్థానంలో డిజిఎం గా రావడం తన అదృష్టమని తెలిపారు. రానున్న కాలంలో సైతం కార్మికులు సింగరేణికి సహకరించాలని కోరారు. అనంతరం సన్మాన గ్రహీత డిజిఎం డి శ్రీనివాసులు మాట్లాడుతూ, ఏరియాతో తనకు విడదీయరాన్ని బంధం ఉందని, కార్మిక సోదరులు తనకు బాగా సహకరించాలని, అందుకు ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతూ ఇక ముందు సైతం సింగరేణి అభివృద్ధి కొరకు పాటుపడాలని సూచించారు. ఈ సందర్భంగా పంపు, వాల్ ఆపరేటర్ సమైక్య సభ్యులు, మహిళ కార్మికులు, సివిక్ కార్మికులు పాల్గొన్నారు.

TIMES OF VARTHA (30-10-2024)MAD_times of varha main (13-2).qxd 10/30/2024 6:33 AM Page 5



## వెంపటి ప్రాథమిక పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త-సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)





దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని మా మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంపటిలో. దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఉపాధ్యాయులం విద్యార్థులకు దీపావళి పర్వదినం ప్రాముఖ్యత గురించి అవగాహన పరచడం జరిగింది పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు పాలకుర్తి ఎల్లయ్య గారు మాట్లాడుతూ దీపావళి అనగా దీపముల వరస అని మనుష్య లలోని అజ్ఞానపు చీకట్లను తొలగించుకుని సన్మార్గం వైపు నడవాలని దీపపు వెలుగు తెలియజేస్తుందని దీపావళి రోజున విద్యార్థులందరూ ఒక దీపం వెలిగించాలని ఆ దీపపు వెలుగు మానవత్వంతో సన్మార్గం వైపు దారి చూపే వెలుగు కావాలని అన్నారు,దీపావళికి టాపాసులు కాల్చేటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని విద్యార్థులు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులకు స్వీట్లు పంపిణీ చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకోవడం జరిగింది.. మా ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు బాణాసంచ పేల్చి ఆనందోత్సాహంతో జరుపుకోవడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మల్లెపాక రవీందర్, జీడి అనిల్ కుమార్, గట్టు మాధవి, నిమ్మర బోయిన నవీన, బండారు భవాని, మిట్టగడుపుల విక్రం, శీలోజ్ రమాదేవి, అబ్బ గాని మంజుల లు పాల్గొన్నారు.

## బిసి మండల్ కమిషన్ సిఫార్సులను వెంటనే అమలు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త-మంచిర్యాల జిల్లా ప్రతినిధి



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశంలో వెంటనే బిసి మండల్ కమిషన్ సిఫార్సులను వెంటనే అమలు చేయాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు డిమాండ్ చేస్తూ మంగళవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని గాంధీ పార్క్ లో నోటికి నల్ల బ్యాడ్జీలు కట్టుకొని, మౌన దీక్ష నిర్వహించి, నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, అప్పటి జనతా ప్రభుత్వం బిసి లకు న్యాయం చేకూర్చేందుకు 1978లో బిపి మండల్ కమిషన్ ఏర్పాటు చేయగా, కమిషన్ దేశవ్యాప్తంగా పర్యటించి 1980లో 40 అంశాలతో కూడిన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందజేయడం జరిగిందని, నివేదిక ఇచ్చి 40 సంవత్సరాలు దాటుతున్న పాలక ప్రభుత్వాలు నేటికీ ఏ ఒక్క సిఫార్సు అమలు చేసిన పాపాన పోలేదని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న బిసి పక్షపాతి చెప్పుకుంటున్న బిజెపి కేంద్ర ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టిన మండల కమిషన్ సిఫార్సులో ఊసే ఎత్తకపోవడం అంటే ఇది బిసి ల పట్ల చూపుతున్న వివక్ష, కుట్రగా భావిస్తున్నామని తెలిపారు. ఇప్పటికైనా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం మండలి కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిసి సమాజం దృష్టికి ఈ అంశాన్ని తీసుకువెళ్లి, బిజెపి ప్రభుత్వాన్ని బిసి సమాజం ముందు దోషిగా నిలబెడుతామన్నారు. దేశంలో ఏ ఉద్యమం లేకుండానే ఈడబ్ల్యూఎస్ పేరుతో దేశ జనాభాలో 10 శాతం జనాభా సైతం లేనటువంటి అగ్రకులాలకు 10 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ప్రభుత్వం, బిసి ల న్యాయమైన డిమాండ్, బిసి ల ప్రజాస్వామ్యబద్ధమైన వాటా ఇవ్వాలని ఉద్యమాలు చేస్తుంటే, వారి న్యాయమైన డిమాండ్ గుర్తించకపోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అన్ని రంగాల్లో బిసి లకు తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు తప్పవని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, సీనియర్ నాయకులు చుంచు రాజ్ కిరణ్, కర్రె లచ్చన్న, శాఖపురి భీం సేన్, అక్కల రమేష్, పంపరి వేణుగోపాల్, బండ సతీష్, గుండోజు రమేష్, కీర్తి బిక్షపతి, ఆరెందుల రాజేశం, రామగిరి రాజన్న చారి, అంకం సతీష్, కట్కూరి శ్రీనివాస్, బోడెంకె కుమార్ లు పాల్గొన్నారు.

## జోనల్ స్థాయి చెస్ టోర్నమెంట్ ను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



పట్టణంలోని బురదగూడెం లిటిల్ ఫ్లవర్స్ ఉన్నత పాఠశాలలో నవంబర్ 15న నిర్వహించు జోనల్ స్థాయి చెస్ టోర్నమెంట్ లో పాల్గొని, విజయవంతం చేయాలని స్కూల్ గేమ్స్ ఫెడరేషన్(ఎస్జీఎఫ్) కార్యదర్శి సిహెచ్ ఫణిరాజ్, చెస్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎండి సిరాజ్ ఉర్ రహమాన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు దామెర్ల సిద్దయ్య, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా చెస్ అభివృద్ధి కమిటీ చైర్మెన్ ఈగ కనకయ్య లు మంగళవారం ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఇటీవల ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి ఎంపిక పోటీల్లో పాల్గొన్న క్రీడాకారులు జోనల్ స్థాయి టోర్నమెంట్ లో పాల్గొంటారని తెలిపారు. పట్టణానికి చెందిన నల్లులు శివ సౌజన్యంతో ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా చెస్ అసోసియేషన్ అండర్ - 14,17 బాలబాలికలకు ఈ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో ఆడేందుకు అర్హత సాధిస్తారని తెలిపారు. టోర్నమెంట్ హాజరైయ్యే క్రీడాకారులు తమ వెంట బోనోఫైడ్, ఆధార్ కార్డు జిరాక్స్, ఎస్జీఎఫ్ అర్హత పత్రాలు నాలుగు సెట్లు తీసుకుని రావాల్సిందిగా సూచించారు. ఈటోర్నమెంట్ లో పాల్గొనే ప్రతి క్రీడాకారుడికి ఉచిత భోజన సదుపాయం కల్పించడం జరిగిందని, ఎవరు చెస్ బోర్డ్ తీసుకొని రాకూడదని, అందరికీ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. మరిన్ని వివరాలకు చీఫ్ ఆర్బిటర్ అంబాల కల్పనా, ఏ కుమార్ పిఈటి, సెల్ నెంబర్ 8978146456 ను సంప్రదించాల్సిందిగా సూచించారు.

## డయల్ యువర్ ఆర్ఎం ఆర్టీసీ ఫోన్ కార్యక్రమంలో తేలుకుంట్ల

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

డయల్ యువర్ ఆర్ఎం ఆర్టీసీ సమస్యల మీద జరిగిన ఫోన్ కార్యక్రమంలో పాతర్లపాడు గ్రామానికి బస్సు సౌకర్యం రద్దయిపోయి సుమారుగా సంవత్సరం పైబడినది అని, దీనివల్ల రెండు కిలోమీటర్లు నాగులవంచ వెళ్లి ఖమ్మం తదితర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తున్నదని దీనివల్ల వృద్ధులు వికలాంగులు, విద్యార్థులు చాలా అవస్థలు పడుతున్నారని, వెంటనే వయా నాగులవంచ మీదుగా పాతర్లపాడు గ్రామానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని పాతర్లపాడు తాజా మాజీ ఉపసర్పంచ్, మండల టిడిపి ఉపాధ్యక్షులు తేలు కుంట్ల శ్రీనివాసరావు ఆర్టీసీ ఆర్ఎం ను కోరారు. పాతర్లపాడు బస్సు సౌకర్యం గురించి మాకు రిప్రజెంటేషన్ వచ్చినదని త్వరలోనే దీనిని పరిశీలించి పరిష్కరిస్తానని వారు తెలియజేశారు.

## మానవత్వం చాటిన కార్మిక సంఘం నేత కంది శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి



ప్రమాదవశాత్తు గాయపడిన మూడేళ్ల బాలుని చికిత్సకు కార్మిక సంఘం నేత, ఏఐటీయూసీ ఏరియా జాయింట్ కార్యదర్శి కంది శ్రీనివాస్ ఆర్థిక సహాయం అందించి, మానవత్వం చాటాడు. గత వారం జిల్లాలోని రామకృష్ణాపూర్ పట్టణం బి జోన్ చెందిన వరుణ్ అనే 3 సంవత్సరాల బాలుడు ప్రమాదవశాత్తు వేడి సాంబారులో పడి 60 శాతం గాయాలపాలు కాగా, పేదరికం కారణంగా వైద్యం చికిత్స అందించలేక బాలుడి తల్లిదండ్రులు పడుతున్న ఇబ్బందులను, వారి దీనస్థితిని మంచి మనస్సుతో గ్రహించి, వారి అవస్థను సోషల్ మీడియా వేదికగా ప్రచారం నిర్వహించి, దాతల సహకారంతో సేకరించిన విరాళం 12,200 రూపాయల నగదును మంగళవారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని మాతా శిశు ఆసుపత్రిలో బాలుని తల్లిదండ్రులకు అందజేసి, బాలుని క్షేమ సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఏరియాలో నిరంతరం కార్మిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ మంచి కార్మిక నాయకునిగా పేరుపొందిన కంది శ్రీనివాస్, మానవతా దృక్పథంతో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ, మంచి మనిషిగా పేరు గడించడం అభినందనీయమని పలువురు ఆయనని అభినందించారు. ఈ సందర్భంగా కంది శ్రీనివాస్ మాట్లాడుతూ, బాలుని చికిత్స నిమిత్తం వాట్సాప్ గ్రూపులో పెట్టిన పోస్ట్ కు స్పందించిన దాతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## విద్యుత్ భారాన్ని ఆపడంలో బిఆర్ఎస్ విజయం

### ఆనందోత్సవాలు జరుపుకున్న బిఆర్ఎస్ శ్రేణులు

### ఎక్స్ ఎంపీపీ తాడికొండ సీతయ్య



టైమ్స్ ఆఫ్ వార్త - సూర్యాపేట జిల్లా ప్రతినిధి (పోతరాజు వెంకన్న)

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల పైన వేయాలనుకున్న 18,500 విద్యుత్ చార్జీల భారాన్ని ఆపిన సందర్భాన్ని పురస్కరించుకొని ప్రజల తరపున సంబరాలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ శ్రేణులకు పిలుపు మేరకు, తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ ఆదేశానుసారం తుంగతుర్తి మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచ కాల్చి సంబరాలు చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు తాటికొండ సీతయ్య, ఎక్స్ ఎంపీటీసీ, నరేష్ ,గోపగాని శ్రీనివాస్ ,మల్లేష్ ,ఉప్పుల నాగమల్లు బొజ్జ సాయికిరణ్, ఏగురి కిరణ్, కొండగడుపుల వెంకటేష్, లతీఫ్, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు నమోదు చేసుకోండి



### పెద్దపల్లి సత్యనారాయణ

### ఓటరు నమోదు దరఖాస్తు పత్రాలు అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త-మందమర్రి

త్వరలో జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్ నమోదు చేసుకోవాలని ప్రజాసంఘాల నాయకుడు పెద్దపల్లి సత్యనారాయణ కోరారు. ఆదివారం పట్టణంలో పెద్దపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓటర్ నమోదు క్యాంపులో పట్టభద్రుల నుండి ఓటు హక్కు నమోదు పత్రాలు స్వీకరించగా, స్వీకరించిన దరఖాస్తు ఫారాలను మంగళవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో మండల తహశీల్దార్ సతీష్ కు అందజేశారు. ఈ సందర్భంగా మండల తహశీల్దార్ సతీష్ మాట్లాడుతూ, నవంబర్ 6 వరకు ఓటు హక్కు నమోదు దరఖాస్తు ఫారాలు తీసుకుంటామని ఎవరైనా దరఖాస్తు చేసుకొని వారు మండల తహశీల్దార్ కార్యాలయానికి వచ్చి, తమ ఓటర్ నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రాంటెంకి దుర్గారాజ్, ముల్కల రాజేంద్రప్రసాద్, పాత వీరస్వామి, ఆకారపు రమేష్, బిరుదుల ప్రదీప్, చీకటి రాజు లు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యం

### ఏరియా జిఎం జి.దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:



ప్రతి ఉద్యోగికి పదవి విరమణ అనివార్యమని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ తెలిపారు. ఏరియాలో ఏరియా పర్యావరణ అధికారిగా విధులు నిర్వహించిన ప్రభాకర్ అక్టోబర్ మాసంలో పదవీ విరమణ పొందబోతున్న సందర్భంగా మంగళవారం పట్టణంలోని ఎల్లందు క్లబ్బులో ఏరియా జిఎం జి దేవేందర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఏరియా జిఎం జి దేవేందర్, ఏరియా ఉన్నతాధికారులు, ప్రభాకర్ దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా జి దేవేందర్ మాట్లాడుతూ, ప్రభాకర్ పదవీ విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సంతోషంగా జీవనం కొనసాగించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన ఏరియాకి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 3 ఏరియా ఎస్ఓటు జిఎం రఘుపతి, ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, జిఎం కార్యాలయ అన్ని విభాగాల హెచ్ఓడి లు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్‌గా సంజయ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:


తెలుగుదేశం పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ కన్వీనర్ గా బి సంజయ్ కుమార్ నియమితులయ్యారు. మంగళవారం హైదరాబాద్ లో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బక్కని నర్సింహులు చేతుల మీదుగా సంజయ్ కుమార్ పార్టీ సభ్యత్వం తీసుకోగా, సంజయ్ ని నరసింహులు పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ గా ప్రకటించారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ తనకు కీలకమైన బాధ్యతలు అప్పగించిన పార్టీ అధిష్టానానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.

## మూత్రపిండ యాంజియోప్లాస్టిలో చారిత్రాత్మక విజయం

### కార్డియోవాస్కులర్ కేర్ లో టచ్ ఆసుపత్రి కొత్త బెంచ్ మార్క్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:





జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని టచ్ ఆసుపత్రి వైద్యులు మూత్రపిండ యాంజి యోప్లాస్టీ విధానాన్ని విజయవంతంగా నిర్వహించి, ఆసుపత్రి హృదయ సంబంధ సంరక్షణలో ఒక ముఖ్యమైన మైలు రాయిని అధిగమించి, చారిత్రక విజయాన్ని సాధించి, కొత్త బెంచ్ మార్కును సృష్టించిందని తెలిపారు. ఆసుపత్రి ప్రఖ్యాత కార్డియాలజిస్ట్ డాక్టర్ బి రాజేష్ క్లిష్టమైన మూత్రపిండా ప్లాస్టిక్ విధానాన్ని విజయవంతంగా నిర్వహించిన సందర్భంగా ఆసుపత్రిలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆసుపత్రి కార్డియాలజిస్ట్ డాక్టర్ రాజేష్ మాట్లాడుతూ, టచ్ ఆసుపత్రి అత్యధిక హృదయ సంరక్షణను అందించడం గర్వంగా ఉందన్నారు. ఈ విజయం తమ వైద్య బృందం నైపుణ్య, అసాధారణమైన రోగికి ఫలితాలను అందించడంలో నిబద్ధతను ప్రదర్శిస్తుందని తెలిపారు. ఆసుపత్రి సీఈవో మాట్లాడుతూ, హృదయ నాళాల సంరక్షణలో అగ్రగామిగా ఉన్న టచ్ ఆసుపత్రి స్థానాన్ని ఈ విజయం మరింత బలోపేతం చేసిందన్నారు. ఈ అద్భుతమైన విజయాన్ని అందించిన కార్డియాలజీస్ట్ డాక్టర్ బి రాజేష్, అతని బృందాన్ని అభినందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం, కార్డియాలజీ విభాగం సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# అసలైన దోషులని వెంటనే అరెస్టు చేయాలి..!

**చిన్న గూడూరు పోలీస్ స్టేషన్ ఎదుట బాధితుల ఆందోళన**

**దాడికి పాల్పడిన వారిపై చర్యలుతీసుకోవాలని డిమాండ్**

**పోలీసుల హామీతో ఆందోళన విరమణ**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి





చిన్న గూడూరు పోలీస్ స్టేషన్ ముందు పురుగుల మందు డబ్బా తో ఉగ్గంపల్లి గ్రామస్తులు మంగళవారం ఆందోళన చేపట్టారు. బాధితుల కథనం ప్రకారం తమ పై దాడికి పాల్పడ్డ వ్యక్తులపై పోలీసులు తగిన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. దసరా పండుగ రోజు ఉగ్గంపల్లి లో రెండు వర్గాల మధ్య గొడవ జరిగి కత్తులతో దాడి చేసుకున్నారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడ్డ ప్రశాంత్, మహేష్, మురళీ, మధు, నాగ రాజు, వెంకన్న,లపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించారు. దీంతో ప్రశాంత్ భార్య యమున,తండ్రి రమేష్ లు ఆందోళన చేపట్టారు. వీరి పై దాడికి పాల్పడిన అదే గ్రామానికి చెందిన దాసరి వెంకన్న, రాజు, యకన్న,ప్రత్యూష, కలమ్మ, సురేష్, సరిత, మహేష్, గండసిరి సాయి, కేసు నమోదు చేసినా ఎటువంటి చర్యలను తీసుకోకపోవడంతో చిన్నగూడురు ఎస్సై ఝూన్సీ పక్షపాత ధోరణి వహిస్తూ రోజులు గడిచిన దాడికి పాల్పడిన వారిని అరెస్టు చేయడం లేదని బాధితుల కుటుంబ సభ్యులు చిన్నగూడురు పోలీస్ స్టేషన్ ఎదుట పురుగుల మందు డబ్బాతో ఆందోళన నిర్వహించారు. తమ పై దాడికి పాల్పడ్డ వ్యక్తులను తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దీంతో మరిపెడ ఎస్సై సతీష్ చిన్నగూడురు పోలీస్ స్టేషన్‌కు చేరుకుని బాధితులకు సర్ది చెప్పారు.సంఘటనకు పాల్పడిన నింధితులపై చర్యలుతీసుకుంటామని హామీ ఇచ్చారు.

**బాధ్యులకు న్యాయం చేస్తా పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్ జై.ఝాన్సీ**

ఉగ్గంపల్లి సంఘటనలో దాడికి పాలు పడ్డ ఇరువర్గాల పై కేసు నమోదు చేశామని ఒక వర్గం వారిని రిమాండ్ కు తరలించడం జరిగిందని త్వరలోనే మిగిలిన వారందరినీ రిమాండ్ కు తరలించడం జరుగుతుందని తెలిపారు. చట్టం దృష్టిలో అందరూ సమానమేనని సబ్ ఇన్‌స్పెక్టర్ జై.ఝాన్సీ అన్నారు.

# మండలంలో జిల్లా అకడమిక్ మోనిటరింగ్ అధికారి కేశవపట్నం రవి



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

జిల్లా అకడమిక్ మోనిటరింగ్ అధికారి కేశవపట్నం రవి కుమార్ చింతకాని మండలం రామకృష్ణాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రార్థనకు హాజరయినారు. తెలుగు, ఇంగ్లీష్, గణితములందు విద్యార్థుల సామర్థ్యములను పరిశీలించినారు. మూల్యాంకనం గావించిన నేషనల్ అచీవ్మెంట్ టెస్ట్ మాదిరి పత్రములను పరిశీలించి విద్యార్థులు రాసిన సమాధానములను విద్యార్థులతో చర్చించినారు. జాతీయ స్థాయిలో డిసెంబర్ 4, 2024 న జరగనున్న నేషనల్ అచీవ్మెంట్ టెస్ట్ విద్యాశాఖ పనితీరుకు గీటురాయని, జిల్లాను రాష్ట్రములో ప్రథమస్థానంలో నిలిపేందుకు అందుబాటులో ఉన్న నెల రోజులు విద్యార్థులను నిరంతరం సాధన చేయించి వారు ఆత్మవిశ్వాసముతో రాసేందుకు సిద్ధముచేయాలని కోరినారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రామకృష్ణాపురంలో పదవతరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలకు సన్నద్ధమవటంపై పలు సూచనలు చేసినారు. ఇరు పాఠశాలల్లో విద్యార్థులకు సిద్ధపరచబడుతున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసినారు. కార్యక్రమములో ప్రధానోపాధ్యాయులు మాధవీదేవి, సత్యనారాయణ, ఉపాధ్యాయులు మరియు కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ నిర్మల పాల్గొన్నారు.

# ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలోనే దాన్యం విక్రయించాలి

**సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి..**

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



సొసైటీల ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే వరి ధాన్యంను విక్రయించాలని ఎడపల్లి సొసైటీ చైర్మన్ పోల మల్కారెడ్డి అన్నారు.మంగళవారం ఎడపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ ఆధ్వర్యంలో మంగళ్పహడ్,కుర్నాపల్లి,వడ్డేపల్లి గ్రామాల్లో ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సొసైటీ చైర్మన్ పోలమల్కారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...జిల్లా కలెక్టర్,డీసీఓల సూచనల మేరకు 17కంటే తక్కువ తేమ శాతం ఉండేవిధంగా తూర్పారపెట్టి నాణ్యమైన వడ్లను కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులను కోరారు. ప్రభుత్వం నిర్ణయించిన ఏ-గ్రేడ్ ధాన్యానికి రూ.2320 లు అలాగే బి-గ్రేడ్ ధాన్యానికి 2300 రూపాయలు మద్దతు ధర పొందాలని అన్నారు.అలాగే ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం ప్రకటించిన విధంగా క్వింటాలుకు రూ.500 బోనస్ పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ అనీల్ కుమార్ రెడ్డి,డైరెక్టర్లు పరిగే సుమన్, పరుశారామ్ గౌడ్, రాంరెడ్డి, కొప్పుల రాములు,కృష్ణ రెడ్డి, నగేష్ గౌడ్, రాములు, రైతులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మలను కలిసిన సొసైటీ అధ్యక్షులు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

తెలంగాణ సహకార మహత్యులు తుమ్మల నాగేశ్వర రావుని హైదరాబాదులో మినిస్టర్ క్వార్టర్స్ లో కలవటం జరిగినది వెంకటాయపాలెం సొసైటీ అధ్యక్షులు రావూరి సైదబాబు. నాగలవంచ సంఘ అధ్యక్షులు నల్లమోతు శేషగిరి, వెంకటాయపాలెం కార్యదర్శి తిరుపతి రావు, నాగలవంచ కార్యదర్శి శ్రీనివాస రావు.

# పొంగులేటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డా.కోట రాంబాబు

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని



తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఖమ్మం లోని వారి క్యాంప్ కార్యాలయం నందు పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు.

# పాఠశాల విద్యార్థులకు గుర్తింపు కార్డులు బెల్టులు టివి అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



పాఠశాల విద్యార్థులకు గుర్తింపు కార్డులు, బేల్ట్ లు, టివి ఆందజేశారు. మదన్ పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు,సుఖీభవ హాస్పిటల్ కి చెందిన,డాక్టర్ భాస్కర్ రెడ్డి,డాక్టర్ కమల్ రాజ్ గౌడ్, ఐడి కార్డ్స్, బెల్టులు అందజేశారు. రతన్ టాటా సంస్థకు చెందిన లింగన్న, ప్రసాద్ రెడ్డి, టివి అందజేశారు. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయుల బృందం చొరువతో,70 వేల రూపాయలు చందాల రూపేణా పోగుచేసి, తరగతుల గోడలపై బొమ్మల పెయింటింగ్స్ వేయించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయ బృందాన్ని గ్రామస్తులు, విద్యార్థుల తలి తండ్రులు అభినందించారు.ఈ కార్యక్రమంలో శుఖీభవ హాస్పిటల్ డాక్టర్లతోపాటు, రతన్ టాట సంస్థప్రతినిధులు, మదన్ పల్లి ఇన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంజుల, గ్రామ మాజీ సర్పంచ్ శంకర్ గౌడ్,మాక్లూర్ మండల పిఆర్టియు అధ్యక్షులు నాగేష్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మెట్టు లక్ష్మి నారాయణ, వీడిసి అధ్యక్షులు, సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఐస్క్రీన్ వ్యాన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్



బోధన్ పట్టణంలోని లయన్స్ కంటి ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన నూతన మొబైల్ ఐ స్క్రీన్ వ్యాన్ ను,లయన్స్ కంటి ఆసుపత్రిలోని ఆపరేషన్ థియేటర్ ను మంగళవారం ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పేదలకు సేవలందిస్తున్న లయన్స్ కంటి ఆసుపత్రి సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ వేమూరి లక్ష్మి, చైర్మన్ నర్సింహా రెడ్డి, ఆసుపత్రి వ్యవస్థాపకులు పోలవరపు బసవేశ్వర్ రావు, శ్రీనివాస్ రావు, ప్రతాప్ గుప్తా, లయన్స్ క్లబ్ ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# చింతకాని మేజర్‌కు నీటిని నిలిపివేసిన అధికారులు



టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని

నాగార్జున సాగర్ ప్రాజెక్టు కాల్వ పరిధి లోని చింతకాని మేజర్ కాల్వకు 7 వ కిలో మీటరు బస్వాపురం వద్ద బొంగ పడిన కారణంగా చింతకాని మేజర్‌కు నీటిని నిలిపివేసిన అధికారులు. తిరిగి మరమ్మతుల అనంతరం చింతకాని మేజర్‌కు నీటినీ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు.

# గడుగు గంగాధర్‌ను సన్మానిచ్చిన బార్ అసోసియేషన్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యునిగా నియమితులైన నిజామాబాద్ నగరానికి చెందిన సీనియర్ న్యాయవాది గడుగు గంగాధర్ ను నిజామాబాద్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జగన్మోహన్ గౌడ్ మాట్లాడుతూ భవిష్యత్తులో అనేక పదవులు అధిరోహించాలని, ఉన్నత స్థాయిలో వెళ్లాలని రాష్ట్ర రైతాంగానికి సేవలందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొంపల్ సురేష్, పిల్లి శ్రీకాంత్, కిరణ్ కుమార్ గౌడ్, నరేందర్ రెడ్డి, బిట్ల రవి, నారాయణ ఉదయ్ కృష్ణ, గణేష్, వెంకటేష్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

# కేసీఆర్ పనైపోయింది

(మొదటి పేజీ తరువాయి)..



నగర ప్రజా ప్రతినిధులను, కార్పొరేటర్లను దక్షిణ కొరియలోని సియోల్‌కు పంపుతామని చెప్పారు. మూసీ ప్రక్షాళన వల్ల రాష్ట్రంలో పర్యాటక రంగం అభివృద్ధి చెందుతుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. మొత్తం 55 కిలోమీటర్ల మేర మూసీని ప్రక్షాళన చేస్తే మరింత అందమైన, అద్భుతమైన నగరంగా హైదరాబాద్ రూపుదిద్దుకుంటుందని చెప్పారు. ఈ ప్రాజెక్టుపై కావాలనే చర్చకు తెరలేపామని అన్నారు. ఈ క్రమంలో మూసీని బాగుచేసే నాయకుడు దొరికాడంటూ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. బీఆర్ఎస్ నేతలకు తనను కలిసేందుకు ఇబ్బందిగా ఉంటే మంత్రులు, అధికారులను కలిసి అభిప్రాయాలను చెప్పొచ్చని సూచించారు. మూసీ కోసం భూములిచ్చేవారిని వందశాతం సంతృప్తి పరిచేలా ప్యాకేజీలు ఇస్తామని హామీనిచ్చారు. అంతేతప్ప ప్రజలను కష్టపెట్టి భూములు తీసుకోబోమని భరోసానిచ్చారు. ప్రాజెక్టును ఎన్జీవోలు వ్యతిరేకిస్తే అర్థం చేసుకోవచ్చు, కానీ పదేండ్లపాటు రాష్ట్రాన్ని పాలించిన బీఆర్ఎస్ ఎందుకు వ్యతిరేకిస్తోందో అర్థం కావటం లేదని విమర్శించారు. మూసీ ప్రక్షాళన లాంటి మంచి పనులకు మీడియా సహకరించాలని కోరారు. ఆ నదీ పరివాహక ప్రాంతంలో వాడపల్లి నుంచి వికారాబాద్ దాకా అవసరమైతే తాను పాదయాత్ర చేపడతానని సీఎం తెలిపారు. బీఆర్ఎస్ హయాంలోని ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం, విద్యుత్ కొనుగోళ్లు తదితరాంశాలపై విచారణ కొనసాగుతోందని ముఖ్యమంత్రి ఈ సందర్భంగా తెలిపారు. అయితే విచారణ సమయంలో కక్ష సాధింపు చర్యలుండబోవని స్పష్టం చేశారు. దర్యాప్తు సంస్థల నివేదికల ఆధారంగానే చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ అంశంలో రాజకీయంగా నష్టం జరిగినా ఎదుర్కొనేందుకు తాము సిద్ధంగా ఉన్నామని వ్యాఖ్యానించారు. పదేండ్ల కాలంలో కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పులపాల్జేశారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. అయినా ఆర్థిక ఇబ్బందులను తట్టుకుని తమ ప్రభుత్వం రైతుల రుణాలను మాఫీ చేసిందని చెప్పారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తారీఖున్నే జీతాలేస్తున్నామని గుర్తు చేశారు. జన్వాడ ఫామ్‌హౌస్‌పై బీఆర్ఎస్ కట్టుకథలు చెబుతోందని సీఎం ఈ సందర్భంగా ఎద్దేవా చేశారు. దీపావళి అంటే ఎవరైనా చిచ్చుబుడ్లు కాలుస్తారు, కానీ జన్వాడ ఫామ్‌హౌస్‌లో సారాయి బుడ్లు బయటపడ్డాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. దావత్ అంటే లైసెన్సు లేని విదేశీ మద్యం బాటిళ్లా? క్యాసినో కాయిన్లా? అని ప్రశ్నించారు. ఏ తప్పూ చేయకపోతే కేటీఆర్ బావ మరిది రాజ్ పాకాల ఎందుకు పారిపోయారు? ముందస్తు బెయిల్‌కు ఎందుకు అప్లై చేశారని నిలదీశారు. గతంలో పోగేసుకున్న అక్రమ సంపాదనతో బీఆర్ఎస్ తన సోషల్ మీడియాలో రాష్ట్ర ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా తమకు మంచే జరిగిందనీ, బీఆర్ఎస్ వల్ల హైడ్రాపై దేశవ్యాప్తంగా చర్చ కొనసాగిందని వ్యాఖ్యానించారు. దేశవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగంలో స్తబ్దత నెలకొందనీ, అంతే తప్ప హైడ్రా వల్ల తెలంగాణలో ఆ రంగం పడిపోలేదని విశదీకరించారు.

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
బుధవారం, 30-10-2024
7

## విద్యార్థులకు లైఫ్ స్కిల్స్‌పై అవగాహన..



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

విద్యార్థులకు విద్యతో పాటు లైఫ్ స్కిల్ పై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. బోధన్ పట్టణంలోని లయోలా హైస్కూల్ లో మంగళవారం విద్యార్థులకు లైఫ్ స్కిల్స్ పై అవగాహన కల్పించారు. కుట్టు శిక్షణ, పులా అల్లకం, ఇంటిలో చేసుకునే వంటలు, చేతి వృత్తుల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురేష్, శోభ, ఇంచార్జు శంకర్, గంగామణి, ఉపాధ్యాయులు అనిత, మీనాక్షి, పద్మ, లావణ్య, రేకా, సుజాత స్టాఫ్ సభ్యులు పాల్గొన్నారు.

## 11మంది పేకాట రాయుళ్ల అరెస్టు..

**రూ.2,03,000లు, 10 సెల్ ఫోన్లు స్వాధీనం**



**టైమ్స్ ఆఫ్ వార్త-బోధన్**

బోధన్ పట్టణంలోని ఆర్టీసీ కాలనీలోని ఓ ఇంటిలో పేకాట ఆడుతున్న సమాచారం మేరకు దాడులు చేసి 11మందిని అరెస్టు చేయడం జరిగిందని పట్టణ సీఐ వెంకట నారాయణ తెలి పారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం ఆర్టీసీ కాలానీలోని ఓ ఇంట్లో పేకాట ఆడుతున్నారని సమాచారం రావడంతో సిబ్బందితో కలిసి దాడులు చేయడం జరిగిందన్నారు. 11 మంది పేకాట రాయుళ్లను అరెస్టు చేసి కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. వారి వద్ద నుండి 2 లక్షల 3 వేల రూపాయలు, 10 సెల్ ఫోన్స్ సీజ్ చేసినట్లు ఆయన తెలిపారు.

## ప్రజల నివాసాలు కూల్చివేస్తామంటే ఉద్యమిస్తాం



**సిపిఎం పార్టీ జిల్లా నేత యర్రా శ్రీనివాసరావు**

**టైమ్స్ఆఫ్ వార్త-ఖమ్మం:**

ఖమ్మం నగరంలోని 3 టౌన్ ప్రాంతంలో 28వ డివిజన్ ప్రకాష్ నగర్ వెనుక భాగంలో గతంలో రైతులు పంట కాలువ కోసం భూమిని ఇచ్చారని, అది కాలువగా ఏర్పడి కాలక్రమంలో ఆ పంట కాలువ కాస్త మురికి కాలువగా మారిందని, పట్టణంలోని మురుగునీరు ఆ కాలవ తర్వాత కాలంలో అండర్ గ్రౌండ్ పైపులు వేసి కాల్వను పూడ్చి ఇప్పుడు ఆ అండర్ డ్రైన్ కాల్వపై రోడ్డు నిర్మాణం చేపట్టాలని, కాంట్రాక్టు కోసం కొంతమంది కార్పొరేటర్లు కొంతమంది సిబ్బంది ప్రయత్నం చేస్తూ గత 40 సంవత్సరాల నుంచి నివాసం ఉంటున్న ప్రజలు ఇండ్లకు రెడ్ మార్క్ పెట్టి 20 గజాలు 15 గజాలు చొప్పున ఇల్లాలు తొలగించాలని, దానికి వ్యతిరేకంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సమగ్ర పరిశీలన చేయాలని కాలువ మధ్య నుండి అటు ఇటు కలిపి 30 అడుగుల రోడ్డు నిర్మాణం చేపట్టాలని పిల్లలు తొలగించవద్దని ఖమ్మం మేయర్ పునుకొల్లు నిరజకు విన్నవించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.... పై అధికారుల దృష్టికి, మంత్రి దృష్టికి తీసుకువెళ్లి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**

**నవంబర్ 6 నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ**

**సర్వే నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లను కలెక్టర్లు పకడ్బందీగా పూర్తి చేయాలి**

**సర్వే షెడ్యూల్ పై విస్తృతంగా ప్రచారం నిర్వహించాలి**

**సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క**

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**






రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు మధిర తహసిల్దార్ కార్యాలయం నుంచి సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి, ఇతర ఉన్నతాధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్షించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు తయారు చేసిన ప్రణాళిక, సర్వే ఉద్దేశం, జిల్లా స్థాయిలో కలెక్టర్ లు తీసుకోవాల్సిన చర్యలు మొదలగు అంశాలను ఉప ముఖ్యమంత్రి వివరించారు. ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే (సామాజిక ,ఆర్థిక ,విద్య ,ఉపాధి, రాజకీయ, కుల సర్వే ) నిర్వహణ విధి విధానాలను క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆమోదించామని అన్నారు. ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరిస్తామన్నారు. ప్రజా ప్రభుత్వం ఉన్నతమైన ఆలోచనతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే చేపడుతుందని, తీసి ఎస్సీ ఎస్టీ ఇతర బలహీన వర్గాల అభ్యున్నతి కోసం వివిధ సామాజిక ఆర్థిక విద్య ఉపాధి రాజకీయ అవకాశాల వారికి మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు తయారు చేసేందుకు ఈ సర్వే ఉపయోగిస్తామని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రజా ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ప్రతి ఇంటి నుంచి వివరాలు సేకరణ జరగాలని, దానికి తగిన విధంగా ప్లాన్ తయారు కావాలన్నారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్ లను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించాలని, గ్రామం మండల జిల్లా సాయి ప్రభుత్వ అధికారులను ఎంపిక చేయాలని, సి.ఆర్.పీ, గెస్ట్ టీచర్ల సేవలు తీసుకోవచ్చన్నారు. 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ ఉండేలా ఈబీ మ్యాప్ లను అప్ డేట్ చేయాలని, ఎన్యుమరేటర్ కు నిర్దిష్టమైన ఎన్యుమరేషన్ బ్లాక్ (ఈబీ) కేటాయించాలని, 10 ఈబీ బ్లాక్ లకు డేటా సేకరణ పర్యవేక్షణకు సూపర్వైజర్ ఉండాలని, సూపర్ వైజర్ 10% ఇండ్లను ర్యాండం గా ఎంచుకొని డేటా వివరాలు తనకి చేయాలని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు ప్రతి మండలానికి ఒక జిల్లా స్థాయి అధికారులు నోడల్ అధికారిగా నియమించాలని, ఇలాంటి పెద్ద స్థాయి సర్వేలలో గత అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వాలని, ఎన్యుమరేటర్ సూపర్వైజర్ లకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. సర్వే నిర్వహణకు అవసరమైన ఫారంలు మార్గదర్శకాలు ముద్రణ స్టేషనరీ ఏర్పాట్లు చేయాలని, ఇండ్ల జాబితా చేపట్టాలన్నారు. సర్వే షెడ్యూల్ వివరాలు ప్రజలకు చేరేలా విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని, నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభించాలని, సర్వే చేస్తున్న సమయంలో కుటుంబ సభ్యుల ఆధార్ కార్డు, రేషన్ కార్డు ధరణి పాస్ పుస్తకాలు కుటుంబం దగ్గర ఉంచుకునేలా విరుద్ధంగా ప్రచారం చేయాలని అన్నారు. సర్వే వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను గుర్తించాలన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబం యజమానికి వారి వద్ద నుంచి సేకరించే సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని తెలియజేయాలని, నింపిన షెడ్యూల్ ఫారం లోని జాగ్రత్తగా భద్రపరచాలని, ఈ డేటా ఇతరులతో ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని తెలిపారు. రోజువారి సర్వే పూర్వకతిని జిల్లా వారీగా ఏరోజుకారోజు సాయంత్రం 6 గంటలకు తెలియజేయాలన్నారు. సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లా కలెక్టర్ ల బాధ్యతలు స్పష్టంగా తెలియజేసామని, ఏ ఇండ్లు మిస్ కాకుండా ఇండ్ల జాబితా ప్రక్రియ పూర్తి చేయాలని, షెడ్యూల్ రూపకల్పన, స్టీకర్, అవసరమైన సామాగ్రి సేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణకు అవసరమైన ఎన్యుమరేటర్లు, సూపర్ వైజర్, డేటా ఎంట్రీ ఆపరేటర్ నియామకం జరగాలని, వీరికి జిల్లా స్థాయిలో అవసరమైన శిక్షణ అందించాలని, ప్రజల వివరాలకు గోపిక పాటించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ఎన్యుమరేటర్లకు స్పష్టమైన ఆదేశాలు అందించాలని సీఎస్ సూచించారు. సిద్దిపేట నుంచి పాల్గొన్న రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహణ చరిత్రలో నిలిచిపోయే ప్రక్రియ అవుతుందని అన్నారు. సర్వే నిర్వహణ పై శాసనసభ తీర్మానం ప్రవేశపెట్టి, క్యాబినెట్ లో ఆమోదం పొంది సంబంధిత ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. ప్రతి 150 కుటుంబాలకు ఒక ఎన్యుమరేటర్ సిద్ధం చేయాలన్నారు. సర్వే ప్రక్రియ పకడ్బందీగా అమలు చేయాలన్నారు. సూపర్వైజర్ లు సర్వే వివరాలు ఎప్పటికప్పుడు తనిఖీ చేస్తూ క్రాస్ చెక్ చేసుకోవాలని అన్నారు. సీఎస్ నుంచి క్షేత్రస్థాయి అధికారి వరకు సమన్వయంతో పని చేస్తూ ఏ తప్పులు లేకుండా సర్వే నిర్వహించాలని, దేశానికే రోల్ మోడల్ విధంగా మన పని తీరు ఉండాలన్నారు. నల్గొండ నుంచి పాల్గొన్న రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ, సర్వే నిర్వహణ షెడ్యూల్ ప్రజలకు తెలిసేలా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. సర్వే పూర్తి చేసిన ఇంటికి స్టిక్కర్ అంటించాలని అన్నారు. నవంబర్ 6 నుంచి సర్వే ప్రారంభమవుతుందన్నారు. మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ ఎన్యుమరేటర్ లతో ఇంటింటి సర్వే నిర్వహించడం ఎంత ముఖ్యమో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి డాటా ఎంట్రీ వివరాలను తప్పులు లేకుండా ఎంట్రీ చేయడం అంతే ముఖ్యమన్నారు. అనంతరం ధాన్యం కొనుగోలు పై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్షిస్తూ జిల్లాలలో నిర్దేశించుకున్న ప్రణాళిక ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పూర్తి స్థాయిలో వెంటనే ప్రారంభించాలని మంత్రి ఆదేశించారు. జిల్లాలో వచ్చే దాన్యం దిగుబడి, అందుబాటులో ఉన్న గోడౌన్ సామర్థ్యం మేరకు అవసరమైతే ఇంటర్మీడియట్ గోడౌన్లను సిద్ధం చేసుకోవాలని అన్నారు. మిల్లింగ్ చార్జీలు గతంలో చాలా తక్కువగా ఉండేవని, వీటిని పెంచేందుకు క్యాబినెట్ సబ్ కమిటీ సిఫార్సు చేసిందని అన్నారు. ఇతర రాష్ట్రాల నుంచి మన కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాకుండా చూడాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, రెవెన్యూ డేవిడ్, జడ్పీ సీఈవో పురుషోత్తం,జడ్పీ నర్మద, సిపిఓ సుబ్బారావు, బిసి వెల్ఫేర్ ఆఫీసర్ నరసింహస్వామి, డిపిఓ హరిప్రసాద్, డిసిఓ వెంకటేశ్వర్లు,డిఎఓ విజయ నిర్మల, డిహెచ్ఓ మరియన్న, ఆర్ అండ్ బీ ఈఈ భీమ్లానాయక్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, పురపాలక సంఘాల కమిషనర్లు, శాంత కుమార్,రవీందర్, వేంకటస్వామి, నరేష్ రెడ్డి, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి శ్రీనివాస్, మేప్మా పిడి , ఎంపీడిఓలు, తదితరులు పాల్గొన్నారు.

## ఒక్కసారి ఎమ్మెల్సీగా అవకాశం ఇవ్వండి

**ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలకోసం కృషి చేస్తా..**

**పి.ఆర్.టి.యు తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్ష వర్ధన్ రెడ్డి**

**టైమ్స్ఆఫ్ వార్త-ఖమ్మం:**



రాష్ట్రంలో గత 10 సంవత్సరాల నుండి విద్యారంగ పరంగా ఎలాంటి సమస్య పరిష్కరించబడలేదు. కానీ ఈ ప్రభుత్వం ఏర్పడ్డాక కేవలం 10 నెలల కాలంలోనే అనతికాలంగా పెండింగ్ లో ఉన్న పండిత పిఈటిల అప్ గ్రేడేషన్ అలాగే బదిలీలు అన్ని కేటగిరీల పదోన్నతులు ఆఖరికి మిగిలిపోయిన పదోన్నతులకు కూడా లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలను నింపడం జరిగింది. ఉపాధ్యాయులకు సంబంధించి ఎలాంటి సమస్య ఉన్న గత రెండు దశాబ్దాల కాలం నుంచి ఏ ప్రభుత్వం ఉన్నా, కొట్లాడి ఉపాధ్యాయుల పక్షాన నిస్వార్థంగా పోరాడుతున్న నాకు ఒకసారి ఎమ్మెల్సీగా అవకాశాన్ని కల్పిస్తే చట్టసభల్లో విద్యారంగానికి పటిష్టపరిచేందుకు, ఎలాంటి సమస్య ఉన్న పరిష్కరించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని పీ.ఆర్.టీ.యు. వ్యవస్థాపక అధ్యక్షుడు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి అన్నారు. అందుకోసము మొట్టమొదటగా ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ మిత్రులందరు ఫారం 19 ద్వారా ఆన్లైన్లో గాని, ఆఫ్ లైన్ లో గాని, నవంబరు ఆరవ తేదీ లోపల అప్లై చేసుకోవాల్సిందిగా కోరారు. స్థానిక సంతోష్ హోటల్ ఫంక్షన్ హాల్ లో జిల్లా అధ్యక్షులు కొమ్మినేని అనిల్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పిఆర్టియు తెలంగాణ ఎమ్మెల్సీ సన్నాహక సమావేశంలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. తనను ఎమ్మెల్సీగా ఎందుకు ఎన్నుకోవాలో మా ఏజెండ ఏమిటో తెలియజేశాము. వాటిలో వచ్చే జూన్ వరకు ఉపాధ్యాయులందరికీ సర్వీస్ రూల్స్ ఏర్పాటు చేయించి నేడు స్కూల్ అసిస్టెంట్లుగా రిటైర్ అవుతున్న ఉపాధ్యాయులకు సుదీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న ఎంఈఓలు, డిప్యూటీ డిఈఓలు, జేయల్ లాంటి ప్రమోషన్లు కల్పించేందుకుగాను కృషి చేస్తాను. సిపిఎస్ విధానాన్ని శాసనమండలిలో ప్రస్తావించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ విషయం మీద విన్నవించి అవసరమైతే చట్ట సవరణలు కాని ప్రభుత్వ నిర్ణయాన్ని గతంలో మేనిఫెస్టోలో పెట్టించిన అంశాన్ని ప్రస్తావించి, వాళ్ళందరికీ ఓపిఎస్ ఇప్పించేందుకు శక్తి వంచన లేకుండా కష్టపడతానని అన్నారు. 3:17 జీవోను రద్దు చేయాలని, గతంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టించిన విధంగా వెంటనే సాధ్యాసాధ్యాలు అనే కాలయాపన లేకుండా ఉన్నటువంటి ఉపాధ్యాయులు ఇబ్బందులు ఎదుర్కొన్నటువంటి ఉపాధ్యాయ మిత్రులకు స్వాంతన చేకూరేలా వారందరికీ స్థానికతను పొందేందుకు శ్రమిస్తానని అన్నారు. ఎస్ ఎస్ ఏ కింద ఉన్నటువంటి అన్ని క్యాడర్లకు కేజీబీవీలకు, సీసీఓలకు, పిటిఐలకు గురుకుల పాఠశాలలో కాంట్రాక్టు పద్ధతిన పనిచేస్తున్న అందరికీ అలాగే గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న సిఆర్ టి లకు గెలిచిన వెంటనే ఎంటిఎస్ ఇప్పించేందుకు కృషి చేస్తానన్నారు. మిగిలిపోయిన భాషా పండితులు పీఈటీలకు వెంటనే మిగిలిన పోస్టులకు అప్ గ్రేడేషన్ చేయించి పదోన్నతులు ఇప్పిస్తాననీ తెలిపారు. ఉపాధ్యాయ సమస్యలలో సంఘాల కతీతంగా ఎవరూ నా దగ్గరకు వచ్చిన ఇప్పటివరకు వారి కోసం కష్టపడ్డాను, పడతాను అలాగే వారికోసం నెలకు జిల్లా చొప్పున జిల్లా ముఖ్య కేంద్రంలో అందుబాటులో ఉండి, వారి ప్రతి సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తాను అన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు గార్లపాటి ఉమాకర్‌రెడ్డి, పిఆర్ టియు తెలంగాణ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి బాలాజీ నాయక్, రాష్ట్ర నాయకులు ఓం ప్రకాష్, మిర్యాలగూడ నాయకులు, టీఎస్ టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వీరు నాయక్, పిఈటి అసోసియేషన్ బాధ్యులు నాగుల్ మీరా, పిఆర్ టియు జిల్లా గౌరవాధ్యక్షులు మట్టా శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ముత్తినేని సురేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు శిరీష, 317 బాధితుల నుంచి దుబాకుల శ్రీనివాస్, పిఆర్ టియు తెలంగాణ రాష్ట్ర నాయకులు పోట్ల నాగేశ్వరరావు, భద్రాద్రి జిల్లా బాధ్యులు జావేద్ మియా, కూచిపూడి దేవేందర్, గిరిజన ఆశ్రమ పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు శివ నాయక్, పిటిఐల సంఘం అధ్యక్షులు సైదులు, సీసీఓల సంఘం అధ్యక్షులు సత్యవతి, ఎంఆర్ సిఓ ఎస్ల సంఘం అధ్యక్షులు బాబు, 98 క్వాలిఫై టీచర్ల సంఘం నాయకులు ఉమా మహేశ్వరరావు, వివిధ సంఘాల బాధితులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టులకు పక్క గృహాల దరఖాస్తుల స్వీకరణ

**టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్**

**టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**



అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలతో పాటు పక్కా గృహాలను అందేలా టియుడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర నాయకత్వం కృషి చేస్తుందని టియుడబ్ల్యూజే(ఐజేయు) జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం చిన్నగూడూరులో జరిగిన టియుడబ్ల్యూజే(ఐజేయు) సమావేశంలో పాల్గొని మాట్లాడారు. యూనియన్లకు అతీతంగా వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు పక్కా గృహాలు అందించే ఉద్దేశంతోనే దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమాన్ని చేపట్టామని అన్నారు. అనంతరం ఇంటిస్థలాలు, పక్కాగృహాల కోసం దరఖాస్తులు స్వీకరించారు. టియుడబ్ల్యూజే (ఐజేయు) ఈసీ మెంబర్ గాడి పెల్లి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ..కార్యక్రమంలో స్టేట్ జర్నలిస్ట్ వెల్ఫేర్ హౌసింగ్ కమిటీ సభ్యులు బండి సంపత్ కుమార్,జిల్లా ప్రధానకార్యదర్శి గాడిపల్లి శ్రీహరి, రాష్ట్రకార్యవర్గ సభ్యులు గంధసిరి రవి, జిల్లాఉపాధ్యక్షులు రావూరి ప్రశాంత్ మండల టియుడబ్ల్యూజే(ఐజేయు) నాయకులు అనంతగిరి నాగన్న, మాచర్ల ఉపేందర్, గండి ప్రవీణ్,గాడి పెల్లి సతీష్,భూపతి కాషయ్య,పసనాద్ విజయ్, గాడిపెల్లి సందీప్,జనక శేఖర్, గునిగంటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ కమిటీ జిల్లా కన్వీనర్ గా కడారి కుమార్ ఏకగ్రీవ ఎన్నిక


**టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్:**



వరంగల్ నగరం, కరీమాబాద్ ప్రాంతానికి చెందిన కడారి కుమార్ ఎస్సి వర్గీకరణ కమిటీ జిల్లా కన్వీనర్ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా చైర్మన్ బండి అశోక్ అధ్యక్షతన హన్మకొండ చౌరస్తా అమరావతి హోటల్ కాన్ఫరెన్స్ హాల్లో సమావేశం నిర్వహించారు. ఎస్సీ వర్గీకరణ పోరాటం సమితి ముందుకు సాగాలని వర్గీకరణపై తదితరులు ప్రసంగించారు. అనంతరం ఎస్సీ వర్గీకరణ జిల్లా కమిటీలు వేయడం జరిగినది . కమిటీలో వరంగల్ జిల్లా కన్వీనర్ గా కరీమాబాద్ ప్రాంతానికి చెందిన కడారి కుమార్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కో కన్వీనర్లుగా సాధు నర్సింగరావు, ఉసిల్ల దయాకర్ లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... మా ఎన్నికను వమ్ము చేయకుండా కర్తవ్యానికి పనిచేస్తానని, నా ఎస్సీ ఉపకులాలకు న్యాయం చేస్తానని, జై భీములు తెలిపారు. నాకు ఈ పదవి రావడానికి సహకరించిన బండి అశోక్, దండు మోహన్, సాకీ సంతోష్, ప్రొఫెసర్ ఎర్రగడ్డ స్వామి, రౌతు రమేష్ లకు కడారి కుమార్ కృతజ్ఞతలు తెలియజేశారు. కడారి కుమార్ కు నరిగే లక్ష్మణ్ బొమ్మల అంబేద్కర్ పలువురు అభినందనలు తెలిపారు.

## ఎనుముల కాదు.. ఎగవేతల రేవంత్‌రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)..



కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంప చెళ్లుమనిపించాలని చెప్పారు. రైతాంగ ప్రజా నిరసన సదస్సుతో కాంగ్రెస్ ప్రభుత్వంపై జంగు సైరన్ మోగిందన్నారు. నిరంజన్‌రెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు వ్యవసాయం పండుగలాగ సాగిందని గుర్తు చేశారు. లక్ష పదివేల ఎకరాలకు నీరిచ్చిన ఘనత నిరంజన్‌రెడ్డిదని చెప్పారు. ప్రస్తుతం రుణమాఫీ కాక, రైతు భరోసా రాక, మద్దతు ధర లేక, రైతు బీమా రాక నానా అవస్థలు పడుతున్న రైతులు రాష్ట్ర ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్నారన్నారు. రేవంత్‌రెడ్డిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, రైతులు, మహిళలు, వయోవృద్ధులకు ఇచ్చిన హామీలను అమలు చేసేవరకు తమ పోరాటం కొనసాగుతుందని చెప్పారు. తమ పార్టీ నాయకులను, కార్యకర్తలను వేధిస్తున్నారని, వాళ్ల సంగతి తమ ప్రభుత్వం వచ్చిన తర్వాత తేలుస్తామని అన్నారు.

## వయో వృద్ధులకు ఆరోగ్య ధీమా

(మొదటి పేజీ తరువాయి)..

ఆ 11 సంస్థల్లో తెలంగాణ బీబినగర్‌లోని ఎయిమ్స్, ఆంధ్ర ప్రదేశ్‌లోని మంగళగిరి ఎయిమ్స్ కూడా ఉన్నాయి. ప్రధాని రుషీకేశ్ ఎయిమ్స్ నుంచి హెలికాప్టర్ ఎమర్జెన్సీ వైద్య సేవను కూడా ప్రారంభించారు, టీకా ప్రక్రియను పూర్తిగా డిజిటైజ్ చేయడం ద్వారా గర్భిణులు, శిశువుల ప్రయోజనార్థతం యువిన్ పోర్టల్‌ను మోడీ ప్రారంభించారు. గర్భిణులు, (పుట్టుక నుంచి 16 ఏళ్ల వరకు) పిల్లలకు ప్రాణ రక్షక టీకాలను సకాలంలో వేయడానికి దీని వల్ల వీలు కలుగుతుంది. అంతే కాకుండా అనుబంధ, ఆరోగ్య సేవ వృత్తినిపుణులు, సంస్థల కోసం ఒక పోర్టల్‌ను ప్రధాని ప్రారంభించారు. ఇప్పుడు ఉన్న ఆరోగ్య సేవల వృత్తి నిపుణులు, సంస్థల కేంద్రీకృత డేటాబేస్‌గా ఇది ఉపయోగపడుతుంది. మధ్య ప్రదేశ్‌లో మూడు వైద్య కళాశాలలకు, పలు రాష్ట్రాల్లో వివిధ ఎయిమ్స్‌లలో సర్వీస్ విస్తరణలకు కూడా మోడీ ప్రారంభోత్సవం చేశారు. ఇతర ప్రాజెక్టులో మడోఈ ఆంధ్ర ప్రదేశ్‌లోని అచ్యుతాపురంలో ఇఎస్ఐసి ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు. ప్రధాని మోడీ శంకుస్థాపన చేసిన ఇతర ప్రాజెక్టుల్లో హైదరాబాద్ నైపర్‌లో బల్క్ డ్రగ్‌ల తయారీ యూనిట్ కూడా ఉన్నది. ఆరోగ్య సేవల రంగంలో భారత్ తయారీ పథకాన్ని పెద్దగా ప్రోత్సహిస్తూ గుజరాత్ వాపి, హైదరాబాద్, బెంగళూరు, ఆంధ్ర ప్రదేశ్ కాకినాడ, హిమాచల్ ప్రదేశ్ నాలాగఢ్‌లలో వైద్య పరికరాలు, బల్క్ డ్రగ్‌ల కోసం ఉత్పత్తి అనుసంధానిత పథకం(పిఎల్ఐ) కింద ఐదు ప్రాజెక్టులను కూడా ప్రధాని ప్రారంభించారు.